MGOIK121
484

మహాభారతం



39D
YUV

C I

MBOIK12' 4847 1

ప్రజా సూక్తం

H:-8.1

తెలుగు సామెతల సంకలనం

W:-5.5

M. V. KRISHNA RAO
Minister for Education & Cultural Affairs,
Executive President
WORLD TELUGU CONFERENCE
HYDERABAD 1975.

కృష్ణారావు గ్రంథాలయము
గాంధీ భవన్, యూనివర్సిటీ

ప్రచురణ :



రిజిష్టర్డ్ నెం. 1/64

యువభారతి

సాంకేతీసాంస్కృతికసంస్థ
5, కింగ్స్‌వే, నికిందరీబాదు. 3

2

PRAJASUKTHAM

A COLLECTION OF TELUGU SAYINGS

ప్రజాసూక్తము

ప్రచురణ : 19

ప్రథమముద్రణ : 3,200 ప్రతులు.
డిశంబరు 2, 1973.

ద్వితీయ ముద్రణ : 5,200 ప్రతులు.
డిశంబరు 25, 1973.

మూడవ ముద్రణ : 5,200 ప్రతులు.
మార్చి 24, 1974 - ఆనంద ఉగాది.

ముఖపత్ర రచన :

శ్రీ శీలా వీర్రాజు

ముద్రణ :

విజయశ్రీ ప్రింటింగ్ వర్క్స్, బషీర్ బాగ్, హైదరాబాద్.

ప్రతులకు :

ప్రజాసూక్తము

5, కింగ్స్‌వే, సికింద్రాబాద్ - 500003.

కార్యాలయం :

ప్రజాసూక్తము

ఆంధ్ర సారస్వత పరిషత్ భవనములు
తిలక్‌రోడ్, హైదరాబాద్-500001.

వెల : రెండు రూపాయలు.

3 4847

తేటతెనుగు ఊట సామెతల మూట



మూడవ ముద్రణ ముచ్చట :

ప్రజాసాహితికి ప్రతీకలైన సామెతలను ప్రజాసూక్తంగా యువభారతి మొటటి ముద్రణలో 3,200, రెండవ ముద్రణలో 5,200 ప్రతులను ప్రచురించి తెలుగు పఠిత్వ లోకానికి అందించగల్గే భాగ్యానికి నోచుకున్నందుకు యువభారతి ఎంతో సంతోషిస్తున్నది. ప్రజాసాహిత్యం పట్లను, యువభారతి పట్లను పాఠకలోకం కనబరచిన అభిమానానికి, ఔదార్యానికి మా కృతజ్ఞతలు.

ఈ 'ప్రజాసూక్తా'ల్ని రచించింది ప్రజలు. ఏరుల పుట్టుక, మునుల పుట్టుక తెలియదన్నారు పెద్దలు సామెతల పుట్టుకకూడ ఎవరికీ తెలియదు. నాటికర్త ఎవరో తెలియదు కనుకనే వాటిని అపౌరుషేయాలు అని అన్నా బాధలేదు. అవి వేదాలవలెనే ఒకతరం మరొక తరానికి అందిస్తుంటే రాతపూతలకు నోచుకోక, జనసామాన్యం నోళ్ళల్లో భద్రంగా వుంటూవున్న భాషా సంపద.

ఈ సామెతలు సామాజిక జీవనంతోపాటు పయనించి ఇతర భాషల్లోకి ప్రవేశిస్తాయి. మన భారతదేశంలోని అన్ని భాషల్లోని సామెతలను సంతరించి పోల్చిచూస్తే వానిలో ఏకాత్మ భాసిస్తుంది. మన పురాణ గాథలన్నీ సామెతలుగా రూపొందాయి. మన సామాజిక జీవనానికి సామెతలు దర్పణం పట్టినవి ఆయుర్వేద జ్యోతిర్వేదాది శాస్త్రాల రహస్యాలు పామరులు అర్థంచేసుకొని ప్రచారం చేసిన తీరుతెన్నులు వీటిలో కన్పిస్తుంటాయి. ఇక వ్యవసాయ ప్రధానమైన మన జాతీయ జీవితంలోని ఎన్నో అంశాలకు ఈ సామెతలు సంకేతాలుగా నిలిచాయి. 'యువభారతి' యీ సామెతలను ఏర్చికూర్చి ప్రజల కందిస్తున్నది. ఏర్పు కూర్పులన్నీ మా 'యువభారతి' ప్రధాన సంపాదకులూ, మా గౌరవ సభ్యులూ డాక్టరు జి. వి. సుబ్రహ్మణ్యంగారి నేతృత్వంలో జరిగినవి ఈ విధంగా 'ప్రజాసూక్తం' రూపకల్పనకు తోడ్పడిన డాక్టరు సుబ్రహ్మణ్యంగారికి మనఃపూర్వకంగా అభివందనలను సమర్పిస్తున్నాము.

'ప్రజాసూక్తా'ల్ని అందంగా అచ్చుపోసి అందించిన 'విజయశ్రీ ప్రింటింగ్ వర్క్స్' అధినేతలు శ్రీ ఏ సూర్యనారాయణగారికి మా నమస్సులు.

ఈ 'ప్రజాసూక్తా'ల్ని తెలుగు ప్రజలు సమాదరిస్తారని విశ్వసిస్తున్నాము.

ఇరివెంటి కృష్ణమూర్తి
అధ్యక్షుడు.
యువభారతి

ఆనంద ఉగాది.
24-3-1974



యువభారతి పరిచయము

మనిషిలో అంతర్లీనంగా, నిక్షిప్తంగా ఉన్న ప్రతిభా పరిమళాలు పరివ్యాప్తం కాగల్గినప్పుడే అతని సృజనాత్మక శక్తికి సార్థక్యం చేకూరుతుంది. సమాజంలో సౌందర్యం, సౌజన్యం, పెంపొందడానికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది. పరస్పరావగాహనం కలుగుతుంది. నిర్మాణాత్మక దృక్పథాలకు ప్రాచుర్యం లభిస్తుంది. సమైక్య భావాలు కుదురుకుంటాయి.

యువభారతి కడచిన పదేళ్లుగా సమాజంలో సామరస్యాన్ని పెంపొందించేందుకు సాహిత్యంకంటె ఇతరమైన సాత్విక సాధనం లేదనే విశ్వాసంతో ఇతోధిక కార్యక్రమాలను రూపొందించి కృషిచేస్తున్నది.

పక్షినికి ఒకమారు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో సాహిత్య సమావేశాలను ఏర్పరచి, యువభారతి తన పక్షులకు సక్రమంగా ఆలోచించే పద్ధతిని, అందంగా శక్తివంతంగా అర్థవంతంగా మాట్లాడగలిగే సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని ఎదుటివారి అభిప్రాయాలను సహనంతో వినే సహృదయాన్ని, ఆలోచన రేకెత్తించి, వివేకాన్ని ఉద్దీపింప చేయగలిగే అధ్యయన శీలతనూ అలవరచేందుకు వివిధ దృక్కోణాలతో రూపొందించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

సాధ్యమైనంత తక్కువ వెలకు వీలైనంత ఎక్కువమందికి ఉత్తమ సాహిత్యాన్ని ప్రజానీకానికి అందిస్తే సాహిత్యంపట్ల అనురక్తి పెరుగుతుందనే నమ్మకంతో ఇంతవరకూ సరస్వతీసాక్షాత్కారం, జీవనగీత, కావ్యలహరి, చైతన్యలహరి, వికాసలహరి వంటి సాహితీ తపోమూర్తుల సందేశాలనందించే గ్రంథాలను వేనవేల సంఖ్యలో ప్రచురించింది. 'రచన' 'మహతి' వంటి వ్యాస సంకలనాలనుకూడా తెలుగువారికి అందించింది. బమ్మెర పోతన భాగవతంలోని యాభైరెండు పద్యాలకు డా॥ సి. నారాయణరెడ్డిగారి కమనీయ వ్యాఖ్యతో 'మందార మకరందాలు'గా ప్రచురించి, లక్షప్రతులు అందించాలనే సంకల్పంతో ఇంతవరకూ 35 వేల ప్రతులను ఒక రూపాయికే అందించి మూడవ ముద్రణకు పూనుకుంది. ఈ ఉగాది రోజుననే వేమన పద్యాలకు ఆరుద్రగారి రసార్ద్రమైన వ్యాఖ్యతో 'వేమన్న వేదం'. పోతన చరిత్రంలోని భోగినీనృత్య ఘట్టానికి శ్రీ వానమామలై వరదాచార్యులుగారి రమణీయమైన వ్యాఖ్యతో 'భోగినీలాస్యం' తెలుగు పాఠకలోకానికి సమర్పిస్తున్నది.

భారతదేశంలో ఎక్కడన్నాసరే - యువభారతి నిర్వహిస్తున్న సాహిత్యోద్యమంలో పాలుపంచుకోగలిగేందుకు ప్రారంభింపబడిన సాహితీమిత్ర పథకంలో ఇప్పటికి దాదాపు 6,500 మంది, యువభారతి భవిష్యన్నిర్మాణంలో సహకరించేందుకు ఆరంభించబడిన శాశ్వత జీవిత సభ్యత్వ పథకాలలో భారతీమిత్రులుగా దాదాపు 350 మంది, భారతీభూషణులుగా 35 మంది చేరారు.

ఉడుతా భక్తితో మేము చేస్తున్న భాషాసేవకు అండదండలుగా నిలిచింది ప్రజలు. వారి సౌహార్ద్రం, భాషా ప్రియత్వం, ఇవే మా పెట్టుబడి. మా తపస్సు ఫలించి తెలుగుదేశంలో అధ్యయనశీలతా, సౌజన్యం, పెంపొందాలని ఆకాంక్షిస్తున్నాం.

ఆనంద ఉగాది,
24-3-1974

ఇరివెంటి కృష్ణమూర్తి
అధ్యక్షుడు.

'సాహితీవాహిని'లో
మూడవ తరంగం

★

'పోతన చరిత్రం'లోని
భోగినీనృత్య సన్ని
వేశానికి శ్రీవానమామలై
వరదాచార్యులుగారి
రమణీయ వ్యాఖ్యానం

★

ఆవిష్కరణ :

ఆనంద ఉగాది
24-3-1974

వెల : 1-50

సాహితీమిత్రులకు
రూపాయే.

పోస్టేజి 0-25 అదనం.


త్వరపడి మీ కాపీని
సొంతం చేసుకోండి !



యువభారతి పక్షి సమావేశాలు



యువభారతి ప్రతినెలా
మొదటి ఆదివారం, మూడవ ఆదివారం
సుల్తాన్ బజారులోని
శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో
మధ్యాహ్నం 2-30 గం॥లకు సమావేశమౌతుంది.
సహృదయులందరూ ఆహ్వానితులే!



'సాహితీవాహినిలో'
రెండవ తరంగం
*
వేమన్న సూక్తుల్లో
మన్నికైన
కొన్ని మౌక్తికాలు
*
ఆవిష్కరణ:
'ఆనంద' ఉగాది
24-3-1974
వెల: 1-50
సాహితీమిత్రులకు రూపాయే.
పోస్టేజి 0-25 అదనం
త్వరపడి
మీకాపీని సొంతం
చేసుకోండి!

వేమన్న వేదం

రసార్ద్రమైన అరుదైన వ్యాఖ్యానం

ప్రజాసూక్తం

తెలుగు సామెతలు

ఆ

అంకెలేనికోతి లంకంతా కెలిచిందట.
అంగట్లో అరువు; తలమీద బరువు.
అంగట్లో ఎక్కువైతే ముంగిట్లోకి వస్తుంది.
అంగట్లో బెల్లానికి గుళ్ళోలింగానికి నైవేద్యం.
అంచుడాబేకాని, పంచెడాబులేదు.
అంచే ఆరడి అవుతుంది, అనకుంచే అలుసవుతుంది.
అండలుంచే కొండలు దాటవచ్చు.
అంత ఉరిమి ఇంతేనా కురిసేది?
అంతా తెలిసినవాడులేడు, ఏమీ తెలియనివాడూ లేడు.
అంత్యనిష్ఠురంకన్నా ఆదినిష్ఠురం మేలు.
అందం చిందినట్లు నాగరికత నష్టమైనట్లు.
అందముంచె ఆయెనా? అదృష్టము ఉండవద్దా?
అందని మానిపండ్లకు అఱ్ఱులు సాచినట్లు.
అందరికి శకునం చెప్పేబల్లి, తానుపోయి కుడితిలో పడ్డట్లు.
అందటికి అన్నంపెట్టేవాడు రైతే!
అందటినీ మెప్పించడం అలవిగానిపని.
అందుచూ అందలమెక్కితే, మోసేవారెవరు?
అందానికి పెట్టినసొమ్ము ఆపదకు అడ్డంవస్తుంది.
అంబలి తాగేవాడికి మీసాలెగబెట్టేవాడొకడు.
"అ అ"లు రావు, అగ్రతాంబూలం మాత్రం కావాల!
అకటా వికటపురాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారము.
అక్కచెల్లెళ్ళకు అన్నంపెట్టి లెక్కవ్రాసినట్లు.
అక్కఅకు ఒదవని అర్థమెందుకు? అక్కరకురాని చుట్టమెందుకు?
అక్కఅకు వచ్చినవాడే అయినవాడు.
అగ్గిచూపితే వెన్న అడక్కుండా కరుగుతుంది.
అగ్గువ అయితే అంగడికి వస్తుంది.

అగ్గువ అయితే అందరూ కొంటారు.
అగ్రహారంపోతే పోయిందికాని, ఆక్టుఅంతా బాగా తెలిసింది.
అచ్చివచ్చిన భూమి అడుగడేచాలు.
అటుకులు బొక్కినోరు, ఆడిపోసుకునే నోరు ఊరుకోవు.
అడక్కుండా చెప్పులిచ్చాడు, అడిగితే గుట్టమిస్తాడని అనుకొన్నట్లు.
అడవిపంది చేను మేసిపోతే, ఊరపంది చెవులు కోసినటు.
అడవిని గాచిన వెన్నెల, ముదిమిని చేసిన పెండ్లి.
అడిగితే చిరాకు, అడుగకపోతే పరాకు.
అడిగినట్టు ఇస్తే. కడిగినట్టుపోతుంది.
అడిగేవాడికి చెప్పేవాడు లోకువ.
అడియాస, పొడియాస దుఃఖానికి కారణం.
అడుక్కొని తినేవాళ్ళకు అరవై ఊళ్ళు.
అడుగు తప్పితే పిడుగు తప్పుతుంది.
అడుగున ఎరువుకొట్టి పైన బంగారం.
అడుసు తొక్కనేల? కాలు కడుగనేల?
అడ్డబొట్టువాడు నిలువు బొట్టువాడు తగవులాడి, సత్రం తగుల పెట్టినట్లు.
అడ్డాలనాడు బిడ్డలుగాని, గడ్డాలనాడు బిడ్డలా?
అతికించిన కోరమీసం అట్టే నిలుస్తుందా?
అతిరహస్యం బట్టబయలు.
అతుకులబొంత గతుకులబాట.
అత్తకాలం కొన్నాళ్ళు, కోడలికాలం కొన్నాళ్ళు.
అత్తకూడా ఒక ఇంటి కోడలే.
అత్త చేసిన పనికి ఆరళ్లు లేవు.
అత్తలేని కోడలు అత్తమురాలు, కోడలు లేనత్త గుణవంతురాలు.
అత్తసొమ్ము అల్లుడికి ధారవోసినట్లు.
అదను ఎటిగి సేద్యం, పదును ఎటిగి పైరు.
అదిగో పులి అంటే, ఇదిగోతోక అన్నట్లు.
అదనుచూచి పొదలో చల్లినా పండుతుంది.
అదృష్టం చెప్పిరాదు, దురదృష్టం చెప్పిపోదు.
అదృష్టం పండితే, ఆరు నూరవుతాయి.
అదృష్టం అందలమెక్కిస్తానంటే, బుద్ధి బురదలోకి లాక్కెళ్ళిందట.
అదే ఊరై తే కోళ్ళు కూయవా?

అద్దడ అనేవాడికి అర్ధరూపాయి; మొద్దుకొట్టేవానికి పెద్దదుడ్డు.
అద్దెకు వచ్చిన గుఱ్ఱాలు అగడ్తలు దాటుతవా?
అధికారికి చెపులుంటాయిగాని, కళ్లుండవు.
అనగా అనగా రాగం, తినగా తినగా రోగం.
అనిపించుకోవలెనా అత్తగారు? అన్నట్లు.
అనిత్యాని శరీరాణి, అందఱిసొమ్ము మనకేరాని.
అనుభవమే శాస్త్రం, మాటలే పంతాల్లు.
అనువుగానిచోట అధికులమనరాదు.
అన్నం వుడికిందో లేదో, అంతా పట్టి చూడనక్కరలేదు.
అన్నదీక్షయేకాని, అక్షరదీక్షలేదు.
అన్నదేవర సన్నగిస్తే, అన్నీ అణుగుతవి.
అన్నము అరఘడియలో అరుగుతుంది, ఆదరణ శాశ్వతంగా ఉంటుంది.
అన్నావారుబాగున్నారు, పడినవారుబాగున్నారు, నడుమఉన్నవారే నలిగిచచ్చారు.
అన్నీ అమర్చిన తరువాత అత్తగారు పేలుపెట్టినట్లు.
అన్నీ ఉన్నవిస్తరి అణగిమణగిఉంటుంది, ఏమీలేనివిస్తరి ఎగిరెగిరిపడుతుంది.
అన్నీ తెలిసినప్పు అమావాస్యనాడుచస్తే, ఏమీతెలియనప్పు ఏకాదశినాడుచచ్చింది.
అన్నీ పండించిన రైతుకు అన్నమే కరువు.
అన్నేసి చూడు, నన్నేసి చూడు.
అన్యాయపు ఊరిలో అబూమొగుడికే బంకు.
అన్యాయపు సంపాదన అసడ్డాలంగా పోతుంది.
అప్పటి కోపము అన్యాయమెరుగదు.
అప్పళాచారివారి సన్నిధిలో అపశబ్దాలకు భయంలేదు.
అప్పు ఇచ్చినవాడు బాగు కోరును, తీసుకున్నవాడు చెడుగోరును.
అప్ప ఉబ్బి చచ్చింది, బావ ఎండి చచ్చాడు.
అప్పుచేసి కొప్పుతీర్చిందట.
అప్పుచేసి చెడును, చెట్టెక్కి చేయి విడిచి చెడును.
అప్పుచేసి పప్పుకూడు.
అప్పులేనిదే ఒక ఐశ్వర్యం.
అప్పుతీర్చి అంగట్లో కాపురం చేయాలి.
అప్పులున్నవాడివెంట, చెప్పులున్నవాడివెంట పోరాదు.
అబద్ధం చెబితే, నిజం చెప్పేవాడికంట్లో కారం కొట్టినట్లుండాలి.
అబద్ధం చెప్పతాపేమిరా? పేన్నిళ్ళబిందెలో ఏడు కొరమీన్లు ఉంటే.
అబద్ధాల పంచాంగానికి అరవై ఘడియలు త్యాజ్యం.

అమ్మ తా పెట్టాపెట్టదు, అడుక్కు తినానివ్వదు.
అమ్మాయినా అడగందే పెట్టదు.
అమ్మా ! నీ అల్లుడు వచ్చాడంటే, నన్నేమి చేస్తాడమ్మా ! నిన్నే తీసికెల్తాడన్నట్లు.
అమరము నెమరుకువస్తే కావ్యాలెందుకు కాల్చనా ?
అమ్మాయి పుట్టింది అంటే, ఆయువు సగం కుంగింది అన్నమాటే !
అయ్య సామెల్ల ఇంట్లోనే !
అయినవారు లోతుకుతీస్తే, కానివారు మిట్టకుతీస్తారు.
అయిపోయిన పెళ్ళికి మేళం ఎందుకు ?
అరచేతిలో ఉసిరికాయవలె.
అరఘడియ భోగం, ఆరునెలల రోగం.
అరగదీసిన గంధపుచెక్కకు వాసన తగ్గునా ?
అరగని కూడు, జరగని మాట.
అరటాకుమీద ముల్లుపడ్డా, ముల్లుమీద అరటాకుపడ్డా, అరటాకుకే ముప్పు.
అరటిచెట్లు రెండుసార్లు గెలవేయునా ?
అరవై ఆరు పిండివంటలూ ఆవు చంటిలోనే ఉన్నాయి.
అరవై ఊళ్ళకు అమలుదారు ఆలికి దాసుడు.
అరవై ఏండ్లు నిండినవాణ్ణి ఆలోచన అడక్కు,
ఇరవై ఏండ్లు నిండనివానికి పెత్తనమీయకు.
అరుంధతీ గిరుందతీ కనపడుటలేదు కాని,
ఆరువందలు అప్పుమాత్రం కనపడుతున్నది.
అర్ధబలంకంటె అంగబలం ఎక్కువ.
అర్ధరాత్రి అంకమ్మ శివాలన్నట్లు.
అర్జీలకు పనులుకావు, ఆశీర్వచనాలకు బిడ్డలు పుట్టరు.
అలకాపురం కొల్లగొట్టినా అదృష్టహీనుడికేమీ దక్కదు.
అల్పవిద్వాంసుడు ఆక్షేపణకు పెద్ద.
అలవి మీరితే అదృష్టమైనా విషమే.
అలికినయింట ఒలికినా అందమే.
అల్పుడికి ఐశ్వర్యం వస్తే, అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాడట.
అల్లమంటే తెలియదా బెల్లంమాదిరి పుల్లగా ఉంటుంది అన్నాడట.
అల్లుడికి చేసినపప్పు, అధిదికికూడ పనికివచ్చినట్లు.
అవ్వాకావాలి ! బువ్వాకావాలి !
అశ్వర్థ ప్రదక్షిణంచేసి, కడుపుపట్టి చూచుకున్నట్లు.
అసలే కోతి, దానికితోడు కల్లుతాగింది; ఆపైన నిప్పులు తొక్కింది.
అస్థమానం అరిచేపిల్లి ఎలుకల పట్టలేదు.

ఆ

ఆకలి అయినవాడు ధర చెడకొడతాడు.
ఆకలి ఎక్కువని రెండు చేతులతో తిన్నట్లు.
ఆకలిగొన్న కరణము పాతకివిలె తీశాడట.
ఆకలి రుచి ఎరుగదు, పలపు సిగ్గెరుగదు.
ఆకలిగొన్నవానికి అనుష్టుప్పులోకాలతో కడుపు నిండుతుందా ?
ఆకారం చూసి ఆశపడ్డానేగాని, అయ్యాడు అందులో పనిచేసి.
ఆకారపుష్టి, నైవేద్యనష్టి.
ఆ గొడ్డు మంచిదయితే, ఆ ఊళ్ళోనే అమ్ముడుపోతుంది.
ఆచార్యుడికి ద్రోహం చేసినా, ఆత్మకు ద్రోహం చేసికోరాదు.
ఆడదాని బ్రతుకు అరటాకు వంటిది.
ఆడదాన్ని చూచినా, అర్థాన్ని చూచినా, బ్రహ్మకైనా పుట్టు బుద్ధులెగులు.
ఆడపిల్ల పుట్టినపుడే ఆధరువు పుడుతుంది.
ఆడలేక అంగణం వంకర అన్నట్లు.
ఆత్మస్తుతీ, పరనిందా, అర్థాపేక్షలేని మహానుభావుడికీ నాకూ డబ్బు,
క్షుద్రజంతువు వాడికే డబ్బా ?
ఆడబోయిన తీర మెదురాయెనటులు.
ఆదర్శాలు శిఖరమెక్కి కూర్చుంటే, అవసరాలు అగాధంలోకి ఈడుస్తాయి.
ఆదారి ఎక్కడికి పోతుంది అంటే, ఎక్కడికీపోదు,
నేను పుట్టినది మొదలు ఇక్కడనే ఉంది అన్నట్లు.
ఆపదకు పాపంలేదు.
ఆపద మొక్కులు, సంపద మటపులు.
ఆపదలో అడ్డుపడేవాడే చుట్టము.
ఆమడలు దూరమైతే, అతఃకరణాలు దూరమౌతవా ?
ఆముదపు విత్తులు ఆణిముత్యాలగునా ?
ఆమెపేరు కుంతలమ్మ, చూడబోతే బట్టతల.
ఆయుష్యం గట్టిగా వుంటే, అడవిలో వున్నా, అయోధ్యలో ఉన్నా ఒకటే.
ఆరంభ శూరుడికి ఆర్భాటమెక్కువ.
ఆరిపోయే దీపానికి దీప్తి ఎక్కువ.
ఆరునెలలు సహవాసంచేస్తే, వారువీరవుతారు.
ఆర్భాట రసికుడొకడు, అనుభవ రసికుడింకొకడు, ఆలింగనరసికుడు మరొకడు.
ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా ?

ఆపలిపెంకివారు ఆత్మబంధువులు, తల్లివంకవారు తగినవారు,
తండ్రివంకవారు దాయాదులు.
ఆలి పంచాయితీ రామాయణం, పాలి పంచాయితీ భారతం.
ఆలు కుదురైతే, చేను కుదురు.
ఆవాహనాలేదు, విసర్జనాలేదు.
ఆవు నలుపైతే పాలు నలుపా?
ఆవుల మంచినవాడే అర్జునుడు.
ఆవులు ఆవులు పేమ్మలాడితే లేగలకాళ్ళు విరిగినట్లు.
ఆవూ, దూడా ఉండగా గుంజ అరచినట్లు.
ఆ వూరికి ఈ వూరు ఎంతదూరమో, ఈ వూరికి ఆ వూరూ అంతేదూరం.
ఆశకు అంతులేదు, నిద్రికు సుఖంలేదు.
ఆశకు ముదిమిలేదు, అర్థికి సౌఖ్యంలేదు.
ఆశ సిగ్గెఱుగదు, నిద్ర సుఖమెరుగదు.
ఆహారంపట్ల, వ్యవహారంపట్ల మొగమాటం పడరాదు.

ఇ

ఇంగువ కట్టిన గుడ్డ, బెల్లం పండిన పొయ్యి.
ఇచ్చేవాడు తీసుకొనేవాడికి లోకువ.
ఇచ్చేవాణ్ణి చూస్తే, చచ్చేవాడైనా లేస్తాడు.
ఇచ్చేవానికి పతాకముపద్దు, చచ్చేవానికి పూదండపద్దు.
ఇంటికంటె గుడి పదిలం.
ఇంటికళ ఇల్లాలే చెబుతుంది.
ఇంటికి దీపం ఇల్లాలే;
ఇంటికి ఒకపుత్ర, ఈశ్వరుడి కొకదండ.
ఇంటికి గుట్టు, మడికి గట్టు.
ఇంటిగుట్టు లంకకుచేటు.
ఇంటిదీపమని మద్దుపెట్టుకుంటే, మీసాలన్నీ తెగకాలినట;
ఇంటిదొంగను ఈశ్వరుడయినా పట్టలేడు.
ఇంటిపేరు కస్తూరివారు, ఇంట్లో గబ్బిలాలకంపు.
ఇంటిపేరు క్షీరసాగరంవారు, ఇంట్లో మజ్జిగ చుక్కకు గతిలేదు.
ఇంట్లో ఈగలమోత, బయట పల్లకీలమోత.
ఇంట్లోదేవుణ్ణి వదలి, వీధిలో చేప్పట్టి మొక్కినట్లు.

ఇంట్లోపిల్లి, బయట పులి.
ఇటువేస్తే హనుమంతుడు, అటువేస్తే వీరభద్రుడు.
ఇదిగో పులి అంటే, అదిగో తోక అన్నట్లు.
ఇద్దఱు పెండ్లాల మగడు ఇఱుకునపడి చచ్చెనట.
ఇనుము కరిగేచోట, ఈగలకు ఏంపవి?
ఇనుము విరిగితే అతకవచ్చును, మనసువిరిగిగో అతకలేము.
ఇన్ని కంతులు కోశానుగాని, నా కంతి అంత నొప్పి మరేదీలేదు.
ఇరుసున కందిపెట్టక, పరమేశ్వరుడి బండి అయినా పారదు.
ఇల్లలుకగానే పండుగవుతుందా?
ఇల్లు ఇరకటం, ఆలు మరకటం.
ఇల్లుకాలి ఏడుస్తుంటే, చుట్టకు నిప్పివ్వమన్నట్లు.
ఇల్లు కాలుతుంటే, బావి తవ్వించినట్లు.
ఇల్లే తీర్థం, వాకిలే వారణాసి, కడుపే కైలాసం.
ఇంటగెలిచి రచ్చ గెలవమన్నారు.
ఇవ్వాళ గుర్రాన్ని ఎక్కడమెందుకు? రేపు గాడిదనెక్కడమెందుకు?
ఇష్టంతో ఇచ్చిందే ఈవి.
ఇష్టంలేని పెళ్ళాన్ని "ఒసే" అన్నాతప్పే! "అమ్మా" అన్నాతప్పే!
ఇసుకతో తాడు పేనినట్లు.
ఇస్తే చెడేదిలేదు, చస్తే వచ్చేదిలేదు.
ఇహం మన్ను, పరం పైడి.

ఈ

ఈగను కప్పమింగితే! కప్పను పాము మింగింది.
ఈగుడి నేను కట్టించలేదు, ఆగుడి ఎవరు కట్టించారో ఎఱుగను అన్నాడట.
ఈతెపోటుకంటె మాటపోటు మానము.
ఈడుచూచి పిల్లనియ్యి, పిడిచూచి కొడవలియ్యి.
ఈనగాచి నక్కలపాలు జేసినట్లు.
ఈనినపులి పైనబడినట్లు.
ఈనాడు ఇంటిలో, రేపు మంటిలో.
ఈవలిగట్టున ఉండే ఆవుకు ఆపెలిగట్టు పచ్చన.

ఉ

ఉండిచూడు ఊరు అందము, నానాటికి చూడు నా అందము.
ఉట్టికి ఎగురలేనివాడు, స్వర్గానికి ఎగురుతాననట్లు.

ఉడుతల ఊపులకు మాకులు ఊగునా ?
ఉత్తకుండకు ఊపిరెక్కువ.
ఉద్దులపుధ్య పేదలకుండతరమా ?
ఉద్యోగికి ఒక ఊరనిలేదు, ముష్టివానికి ఒక ఇల్లనిలేదు.
ఉన్నవూరు కన్నతల్లివంటిది.
ఉన్నదే మనిషికి పుష్టి, తిన్నదే పసరానికి పుష్టి.
ఉన్నమాట అంటే, ఉలుకెక్కువ.
ఉన్నవాడు ఉన్నవాడికే పెట్టును, లేనివాడూ ఉన్నవాడికే పెట్టును.
ఉపాయమున్నవాడు ఊరిమీద బ్రితుకుతాడు.
ఉపాయం లేనివాడు ఉపవాసంతో చచ్చాడు.
ఉపాయం లేనివాణ్ణి ఊళ్ళోనుంచే వెళ్ళగొట్టమన్నారు.
ఉప్పుతిన్న ప్రాణమూరుకోదు.
ఉప్పూలేదు, కారమూలేదు, అమ్మతోడు కమ్మగుంది.
ఉయ్యాలలో బిడ్డనుపెట్టి, ఊరంతా పెతికినట్లు.
ఉలిపికట్టె కేలరా ఊళ్ళో పెత్తనాలు ?
ఉల్లిని నమ్మి, తల్లిని నమ్మి చెడ్డవాడు లేడు.
ఉల్లి పుల్లికాదు, కాకి కోకిలకాదు.
ఉల్లిచేసిన మేలు తల్లిఆయినా చేయదు.
ఉభయభ్రిష్టత్వం ఉప్పర సన్యాసం.

ఊ

ఊరంతా చుట్టాలు, ఉట్టికట్టుకోను చోటులేదు.
ఊరకున్నవాడే ఉత్తమయోగి.
ఊరకున్నవాడిని ఊరేమీ చేయలేదు.
ఊరకున్నవాడికి ఊహలురావు.
ఊరందరిదీ ఒకదారి, ఉలిపికట్టె దొకదారి.
ఊరికే పెట్టేఅమ్మా, నీ మొగుడితోపాటు పెట్టమన్నట్లు.
ఊరికేవస్తే, మావాడు ఇంకొకడున్నాడు అన్నట్లు.
ఊళ్ళో అధికారమైనా వుండాల, ఊరంచు పొలమైనా ఉండాల.
ఊహలు ఊళ్ళేలుతుంటే, కర్మం కట్టెలు మోస్తున్నది.
ఊళ్ళేలనివారు రాజ్యాలేలుతారా ?
ఊసరపల్లివలె, రంగులు మార్చేవాడు.

బు

బుణశేషం, పగ్గిణశేషం, అగ్నిశేషం ఉంచరాదు.

ఎ

ఎంగిలికి ఎగ్గులేదు, తాగుబోతుకు సిగ్గులేదు.
ఎండచే నీడ మెరయును.
ఎండిన ఱొళ్ళుగోడు ఎవడికి కావాలి, పండిన ఱొళ్ళుకు అందఱూ పగ్భువులే.
ఎంత పండినా కూటికే, ఎంత వుండినా కాటికే.
ఎంత పెద్దగుమ్మడికాయైనా కత్తిపీటకు లోకువే.
ఎంతవారలైనా కాంతదాసులే.
ఎందరో మహానుభావులు అన్నారు.
ఎక్కడవున్నావే కంబళీ అంటే, వేసినచోటనే గొంగళీ అన్నదట
ఎక్కడయినా బావ అనుగాని, వంగతోటలో బావా అనకు.
ఎక్కడ మేసినా, మనఇంట్లో పాలిస్తే చాలు.
ఎక్కడిదిరా ఈ పెత్తనం? అంటే, మూలనుంటే నెత్తినవేసుకున్నా నన్నాడట
ఎక్కడిసీరూ పల్లానికే చేరుతుంది.
ఎక్కువ తెలివి ఏడ్పుల కారణం, తక్కువ తెలివి తస్నుల కారణం.
ఎగిరెగిరి దంచినా అంతేకూలి, ఎగరకదంచినా అంతేకూలి.
ఎత్తేవాడుంటే ఏకులబుట్టా బరువే.
ఎదుట లేకుంటే, ఎదలో ఉండదు.
ఎద్దైనా ఏడాదికి నేర్చును, మొద్దు ముప్పై ఏళ్ళకయినా నేర్వదు.
ఎద్దుకేమి తెలుసును అటుకుల రుచి.
ఎముకలేని నాలుక ఏమైనా పలుకుతుంది.
ఎరువుల సొమ్ములు బరువులచేటు; తియ్యాపెట్టా తీపులచేటు,
అందులో ఒకటిపోతే అప్పులచేటు.
ఎరువు ఉంటే, వెట్టివాడూ సేద్యగాడే.
ఎరువులేని పొలము-పేగంలేని ఏరు.
ఎలుక ఎంత ఏడ్చినా, పిల్లి కనికరిస్తుందా?
ఎవడి నోటికంపు వాడికి తెలియదు.
ఎవడు తర్పిప్వకున్న గోతిలో వాడే పడతాడు.
ఎవరి ఏడుపు వాళ్ళకే ఎదురు తగులుతుంది.
ఎవరికంపు వారికింపు.

ఎవరిపిచ్చి వారికానందం.
ఎవరికి పెట్టావే దండము, అంటే, మీలో బుద్ధిహీనుడికి అన్నదట.
ఎవరిపాపాన వాళ్ళపోతారు.

ఏ

ఏ కట్టిన నిప్పుంటే ఆ కటే్ర కాలును.
ఏ కాలు జారినా మోపుకే మోసం.
ఏకుతో తాకితే, మేకుతో మోదుతారు.
ఏటి ఒడ్డున చేను, చీటికి మాటికి భయం.
ఏటికి ఏటు, మాటకు మాట.
ఏటికి ఎదురీదినట్లు.
ఏటి వంక ఎవరు తీరుస్తారు?
ఏట్లోపారె నీరు ఎవరు తాగితే ఏమి?
ఏడు మారినా, ఈడు ముదిరినా, ఏమీ మారదు ఈ లోకంలో.
ఏడు మెతుకులు తింటే ఏనుగంత సత్తువ.
ఏడ్చేవాని ఎడమ చేతికిర్రింద, కుట్టేవాని కుడిచేతికిర్రింద కూర్చోరాదు.
ఏడ్చేవాని మొగుడు ఏస్తే, నా మొగుడూ వస్తాడు.
ఏతాము పాటకు ఎదురు పాటలేదు.
ఏ దారి అంటే, గోదారి అన్నట్లు.
ఏ దేముడు వరమిచ్చినా, పెనిమిటి లేందే పిల్లలు పుట్టరు.
ఏనుగును చూసి కుక్కలు మొరిగినట్లు.
ఏనుగు రొంపిలో కూరుకుపోతే, కాకికికూడా లోకువే.
ఏపాటు తప్పినా, సాపాటు తప్పదు.
ఏ మందలో కట్టినా మన మందలో ఈనితే సరి.
ఏమిచేసి బ్రితుకుదునమ్మా అంటే, నోరుచేసుకు బ్రితుకు బిడ్డా అన్నదట.
ఏమీలేనమ్మకు ఏతులు లావు, ఉన్నమ్మకు ఆశలు లావు.
ఏమీ లేనివానికి ఏతులు లావు, స్వాములవారికి జడలులావు.
ఏ యాకల పక్షి ఆ గుంపులోనే చేరుతుంది.
ఏ రాయి అయిలేనేమి పండ్లూడ గొట్టుకొనడానికి?
ఏరు ఎన్ని వంకరలు పోయినా సముద్రంలోనే పడుతుంది.
ఏరు దాటేవరకు ఎంగన్న, ఏరుదాటినాక సింగన్న.
ఏరు మూడెడు తీస్తే, కొలను బారెడు తీస్తుంది.
ఏరుకొని తినేపక్షికి, ముక్కుసి ముల్లు విరిగినట్లు.

ఏబు ఎంతపారినా కుక్కకు గతుకు నిశ్శే।
ఏబుదాటి, తెప్ప తగులబెట్టినట్లు.
ఏలడానికి ఊళ్లు లేకపోవచ్చుగాని, ఎత్తుకు తినడానికి ఊళ్లలేవా?
ఏ వాడ చిలుక ఆ వాడ పలుకు పలుకుతుంది.
ఏ వేషం వచ్చినా, దివిటీవానికే చేటు.

ఐ

ఐశ్వర్య దేవత హలంలోనే ఉంది.

ఒ

ఒంటికంటె జంట మేలు.
ఒక కల గనగానే తెల్లవారుతుందా?
ఒక చెయ్యితట్టితే చప్పుడవునా?
ఒకడి పాటు, పదిమంది సాపాటు.
ఒకనాటి వేషానికి మూతిమీసాలు గొరిగించుకున్నట్లు.
ఒక పాపుచేత రెండుపార్లు కరిపించుకుంటామా?
ఒకరిదైతే ఓపినంత, తనదైతే తగరమంత.
ఒకేజోడు అందరికీ సరిపోవునా?
ఒక్క దెబ్బకు రెండు పిట్టలు.
ఒక్కొక్కరాయి తీస్తుంటే, కొండయినా తరుగుతుంది.
ఒళ్ళు వంగనివాడు దొంగలతో కలసినాడట!
ఒళ్ళు వంగనివారికి ఊరు అచ్చిరాదు.

ఓ

ఓడలు బండ్లవచ్చు, బండ్లు ఓడలవచ్చు.
ఓనమాలే ఱుక్కులు, ఒకటిరెండే లెక్కలు.
ఓపనివాడు కోరవిటీ, ఒంటరివాడు ఆడనిటీ లేదు.
ఓపనివారికి వద్దన్నవారే తల్లిదండ్రులు.
ఓరీ రజక చక్రవర్తీ! అంటే, అంత పెద్దపేరు మాకెందుకు దొరా!
మీకే ఉండనీయండి అన్నాడట!

ఔ

'ఔ'ననటానికి, కాదనటానికి అత్త అధికారంకాని, కోడలికేముంది?
ఔను-కాదు అనేమాట ఎంతచిన్నవో, వాటిని అనడం అంత కష్టం.
ఔషధం కానిది అవనిలో లేదు.

క

కంచు మోగినట్లు కనకంబు మోగునా ?
కంచెలేని చేను, కన్నతల్లిలేని బిడ్డ ఒకటి.
కంచె చేసినదే కమతము.
కంచే చేసుమేస్తే కాపేమి చేయగలడు ?
కంటికి రెప్ప, కాలికి చెప్ప.
కంటికి రెప్పలు పోయాక, కాటుక పూలు ఉంటే ఏమాయె ?
కంటివంటి ప్రకాశంలేదు, మంటివంటి ఆధారంలేదు.
కండ్లు ఉంటేనే కాటుక.
కండ్లు కావాలంటవి, కడుపు వద్దంటది.
కండ్లు పోయిన తరువాత సూర్యనమస్కారాలు.
కండ్లు మూయించవచ్చునుగాని, కలలు గనేటట్లు చేయగలమా ?
కంతి బలపుకాదు, చింత తీరికకాదు.
కందం చెప్పినవాడు కవి, పందిని పొడిచినవాడు బంటు.
కందకులేదు, చేమకులేదు, తోటకూరకు దురద ఎందుకు ?
కందకులేని దురద కత్తిపీటకా ?
కందెన వేయని బండికి కావలసినంత సంగీతం.
కంబళిలో తింటూ, వెంట్రికలు ఏరినట్లు.
కంసాలివాని ఇంటికెడితే బంగారముంటదుగాని,
కుమ్మరివాని ఇంటి కెడితేమాత్రం మట్టి అంటుకుంటుంది.
కట్టిన ఇంటికి వంకరలు చెప్పేవారు పెయ్యిమంది.
కట్టినవానికొక ఇల్లయితే, అద్దెకున్నవాని కన్నీ ఇండ్లే.
కట్టులేని ఊరు, గట్టులేని చెరువు.
కట్టెవంక పొయ్యే తీరుస్తుంది.
కడచి బ్రతికినామని గంతులు వేయరాదు.
కడివెడు పాలకు ఒక్క మజ్జిగబొట్టు.
కడుపుకు పెట్టిందే కన్నతల్లి.
కడుపు కూటి కేడిస్తే, కొప్పు పూల కేడ్చిందట.
కడుపు చించుకుంటే, పేగులు కాళ్ళమీద పడును.
కడువు చించుకున్నా, గారడీ విద్యే అన్నట్లు.
కడుపులో ఎట్లావుంటే, కాపురమట్లా వుంటుంది.
కడుపులోవి మంట కానరాని మంట.
కడుపులో లేనిది కొగలించుకుంటే వస్తుందా ?

M. V. KRISHNA RAO
Minister for Information
Government of Andhra Pradesh
WORLD TELUGU CONFERENCE
HYDERABAD 1975.

కత్తి తలగడకాదు, కల నిజంకాదు.
కత్తిపోటు తప్పినా, కలంపోటు తప్పదు.
కథ అడ్డం తిరిగింది.
కథ కంచికి, మన మింటికి.
కదురు, కవ్వము ఆడితే కబుపేలేదు.
కనిపెంచినవాడు కొడుకులుగాని, కోడళ్ళు వచ్చాక కొడుకులా?
కన్నీరు క్రిందకు కారుతుంది, పన్నీరు పైకి చిమ్ముతుంది.
కన్ను మనదే, వేలూ మనదేనని, పొడుచుకుంటామా?
కన్నొకటి లేదుగాని, (కా)కంతుడు కాడా?
కయ్యానికైనా, వియ్యానికైనా, నెయ్యానికైనా సమత వుండాలి.
కరక్కాయ కన్నతల్లి.
కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం.
కరువుకు చింతలు, కాలానికి మామిళ్లు.
కరువుకు దాసరులైతే, పదాలెక్కడ వస్తాయి?
కర్మ చండాలునికంటె, జాతి చండాలుడు మేలు.
కరుడులేని భారతం, శాంతిలేని కషాయం ఒకటే.
కర్ణునితో భారతం సరి, కార్తీకమాసంతో వానలు సరి.
కర్పూరి అరిగితేనే కాపు బ్రతుకు.
కలకాలపు దొంగ ఒకనాడు దొరుకును.
కలలో కాంత, నీటిలో నీడ సమానం.
కలలో జరిగింది ఇలలో జరగదు.
కలలో భోగం, కలతోటే సరి.
కలిగినవాని కందరూ చుట్టాలే.
కలిపి కొట్టరా, కావేటిరంగా.
కలిమి లేములు కావడి కుండలు.
కలుపు తీయని పుడి, దేవుడులేని గుడి.
కలుపు తీయనివాడు కోత కోయడు.
కళ్యాణానికి ఒకరు వస్తే, కన్నం వేయడానికి ఇంకొకరు వస్తారు.
కల్లాకపటం లేనివారికి కష్టాలు తప్పవు.
కళ్యాణమొచ్చినా, కక్కొచ్చినా ఆగవు.
కల్లు పసిడికి కాంతిమెండు.
కల్లోలిత్తనం, పెల్లిగాదెలు.
కళ్లు రెండున్నా, వినిపించే పస్తుకాకపే,

కవికి, ఏంసాలీకు సీసం లేలిక.
కవితకు మెప్పు, కాంతకు కొప్పు.
కష్టపడి ఇల్లుకట్టి, కల్లుతాగి తగులబెట్టినట్లు.
కష్టపడి సుఖపడమన్నారు.
కష్ట సంపాదనము, ఇష్ట భోజనము.
కష్టాలు కలకాలం కాపురముండవు.
కసపు లేనిదే పశువు లేదు, పశువు లేనిదే పెంటలేదు, పెంటలేనిదే పంటలేదు, పంటలేనిదే వంటలేదు.

కాంచనం కర్మ విమోచనం.
కాకినితెచ్చి పంజరంలో ఉంచితే, చిలుక పలుకు పలుకుతుందా?
కాకి ముక్కున దొండపండువలె.
కాగల కార్యం గంధర్వులే తీరుస్తారు.
కాచిన చెట్టుకే కట్టె దెబ్బలు.
కాటిదగ్గరి మాటలు కూటిదగ్గర ఉండవు.
కానపచ్చే కొండలను గాబ్బిక్కి చూడటం ఎందుకు?
కానుగ సీడ. కన్నతల్లి సీడ.
కానున్నది కాకమానదు, రానున్నది రాకమానదు.
కాపుల కష్టం, భూపుల సంపద.
కామిగాక మోక్షగామి కాడు.
కాలం పోతుంది, మాట నిలుస్తుంది.
కాలికి దూరమైతే, కంటికి దూరమా?
కాలికి వేస్తే మెడకు, మెడకువేస్తే కాలకి.
కాలితోనడిస్తే కాశీకి పోవచ్చునుకాని, తలతోనడిస్తే తలవాకిలి దాటవచ్చునా?
కాలు చేయి పున్నంతకాలం కాలం గడుస్తుంది.
కాలుజారితే తీసుకోగలంగాని, నోరుజారితే తీసుకోగలమా?
కాలుప దాటలేనివాడు కడలి దాటగలడా?
కాకిపిల్ల కాకికి ముద్దు.

కీడెంచి మేలెంచవలెను.
కీలెరిగి వాతబెట్టాల.

కుంటిసాకులు - కొంటె మాటలు.
కుంద ఎప్పుడువేదో, కుదురు అప్పుడేవేయు.
కుండసు మూయను మూకుడున్నదిగాని, లోకుం నోరుమూయను ఏమున్నది?

కుండలదుమ్మె రాళ్ళతో దులిపినట్లు.
కుండలూ, చాటలు లేవని, వండుకోతినటం మానుకుంటామా?
కుక్కకు ఏ వేషం వేసినా మొరగకమానదు.
కుక్కతోక చక్కనవుతుందా?
కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్లు.
కుక్కను అమ్మితే, డబ్బు మొరుగుతుందా?
కుక్కలు బలిస్తే గోనెలు మోస్తవా?
కుడితి కుండలోపడ్డ ఎలుకవలె.
కులంచెడ్డా సుఖం దక్కవలె.

కూటికుంటే కోటికున్నట్లు.
కూటిలోనిరాయి తీయలేనివాడు ఏటిలోనిరాయి తీయగలడా?
కూడబెట్టినవాడు కుడువనేర్చునా?
కూర్చుండి తింటూవుంటే, కొండ అయినా కరగిపోతుంది.
కూర్చున్నవానికి కుప్పలు, తిరిగినవానికి తిప్పలు.
కూసే గాడిద వచ్చి, మేసే గాడిదను చెరచిందట!

కృష్ణాస్నానానికి కొండుభొట్లాజ్ఞా?

కొంగ జపము చేపల కొఱకే.
కొండంత దూదికి కొండంత నిప్పెందుకు?
కొండంత దేవుడికి కొండంత పత్రి పెట్టగలమా?
కొండ అద్దమందు కొంచమై ఉండదా?
కొండకు ఒక వెంట్రుక ముడివేస్తే, వస్తే కొండేవస్తుంది,
పోతే వెంట్రుకే పోతుంది.

కొండతో తగరు ఢీ కొన్నట్లు.
కొండనాలుకకు మందువేస్తే, ఉన్ననాలుకకాస్తా ఊడిపోయిందట.
కొండనుత్రవ్వి ఎలుకనుపట్టినట్లు.
కొడుకు మనవాడైతే, కోడలు మనదౌతుందా?
కొత్త ఒకవింత, పాత ఒకరోత.
కొనగాతీరనిది, కొసరితే తీరునా?
కొన్నది వంకాయ, కొసరింది గుమ్మడికాయ.
కొప్పున్నామె ఎటుతిప్పినా అందమే.
కొఱతతో తలగోకుకొన్నట్లు.

కోడలికి బుద్ధిచెప్పి, అత్త తెడ్డునాకిందట.
కోతికి కొబ్బరికాయ దొరికినట్లు.
కోర్టుకెక్కినవారుఒకరు ఆవు, కొమ్మును, ఇంకొకరు తోకను పట్టుకుంటే,
మధ్య వకీలు పొదుగు దగ్గిర కూర్చుంటాడు.

గ

గంగలో మునిగినా కాకి హంస అవుతుందా?
గంగిగోవుపాలు గంపెడేచాలు.
గంజిలోకి ఉప్పులేకుంటే, పాలలోకి పంచదారట.
గజమూమిథ్య. పలాయనమూ మిథ్య అన్నట్లు.
గజ శాస్త్రవేత్తలకు గజారోహణం వస్తుందా?
గట్టిగా ఆయుష్యముంటే, గరిక నూరిపోసినా బతుకుతాడు.
గట్టు చేరిన వెనుక, పుట్టివానితో పోట్లాడినట్లు.
గడియ పురసత్తులేదు, గవ్వ ఆదాయంలేదు.
గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్.
గత జల సేతు బంధనము.
గతి చెడినా మతి చెడరాదు.
గతిలేనమ్మకు గంజేపానకం.
గతిక మేసిన గాడిదే చస్తుందిగాని, గతీక చావదు.

గాడిదకు గడ్డివేసి, ఆవును పాలిమ్మన్నట్లు.
గాడిదకు తనకూత కమ్మగానే వుంటుంది.
గాడిదకు పులితోలు కప్పితే కఱవగలదా?
గాడిదకు భోగినీళ్ళుపోస్తే, బూడిదలో పొర్లాడిందట.
గాడిదలతో సేద్యం చేస్తూ, కాలితన్నులకు దడిస్తేఎట్లా?
గాడిద సంగీతానికి ఒంటె ఆశ్చర్యపడితే,
ఒంటె అందానికి గాడిద మూర్ఛపోయిందట.
గాలికిపోయిన కంపను కాలికి తగిలించుకొన్నట్లు.
గాలిని మూటకట్టినా గయ్యాళిపోరు కట్టలేడు.
గాలిలో మేడలు కట్టినట్లు.
గుడిదగ్గరైతే గురుత్వం దూరమవుతుంది.

గుడి మింగేవాడికి తలుపులు అప్పడాలు.
గుడిమింగేవాడొకడయితే, గుడిని లింగాన్ని మింగేవాడింకొకడు,
గుడిని గోపురాన్ని మింగేది మరియొకడు.

M. V. KRISHNA RAO
Minister for
WORLD TELUGU CONFERENCE
HYDERABAD 1975

గుడ్డిఎద్దు చేలోపడ్డట్టు.
గుడ్డికంటికి పగలయితేనేమి? రాత్రయితేనేమి?
గుడ్డికన్ను మెల్లమేలా.
గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినట్లు.
గుమ్మడికాయల దొంగ అంటే, భుజాలు తడుముకున్నట్లు.
గురువు నిలుచుండి తాగితే, శిష్యుడు పరుగెత్తుచూ తాగుతాడు.
గుణ్ణపు గుడ్డిదయినా, దాణాకు తక్కువలేదు. (తప్పదు)
గుసగుసలుపచ్చి గుడిసెకు దాడితెచ్చె.
గురివింద తన మడ్డికింద నలుపెరుగదట.

గృహప్రవేశానికి వెడుతూ, గుడ్లగూబను చంకనబెట్టుకొని పోయినట్లు.

గొంచులో పచ్చిపెలక్కాయ పడ్డట్లు.
గొడుగుపై గొడుగు పెట్టినా పిడుగుకు అడ్డమా?
గొడ్డలి ఎక్కడపెట్టినాపురా? అంటే కొట్టే చెట్టుదగ్గిర;
కొట్టే చెట్టెక్కడుందిరా? అంటే గొడ్డలిదగ్గియ అన్నాడట.
గొప్పగ లెలిసినవారే, గోతిలో పడతారు.
గొట్టె ఎంత ఎదిగినా తోక బెత్తెడే.
గొట్టె కోసేవాణ్ణే నమ్ముతుంది.
గొట్టెల మందలో తోడేలు పడ్డట్లు.

గోచికి ఎక్కువ, కోకకు తక్కువ.
గోచికి మించిన దరిద్రములేదు, శాకటమించిన లోపులేదు.
గోటితో పోయేపనికి గొడ్డలి ఎందుకు?
గోడకు పూసిన సున్నము విడెములోనికి వచ్చునా?
గోడనుపెట్టి తడక తన్నాలిగాని, తడక తన్ని గోడను పెట్టరాదు.
గోడమీది పిల్లివాటము.
గోడలకు చెవులుంటాయి, నీడలకు నోళ్ళుంటాయి.
గోధుమలు వేస్తే, జొన్నలు పండునా?
గోముఖ వ్యాఘ్రం.
గోరుచుట్టుపై రోకలిపోటు.
గోవును గోలెం దగ్గరికి తీసుకెళ్ళగలం గాని, కుడితి తాగించగలమా?
గోవేతల్లి, ఎద్దేతండ్రి!

గ్రాసంలేని కొలువు, రసంలేని కావ్యం.

ఘ

ఘడియకు హాజీ, ఘడియకు ఫాజీ.
ఘడియ తీరుబాటులేదు, దమ్మిడీ ఆదాయంలేదు.

చ

చంకకు ఎక్కినపిల్ల చచ్చినా దిగదు.
చక్కనమ్మ చిక్కినా, చక్కనే. (అందమే)
చక్రవర్తి చేస్తే శృంగారం, చాకలిచేస్తే వ్యభిచారం.
చచ్చినపామును కొట్టడానికి అందరూ బంట్లే.
చచ్చేకాలానికి సత్యభామవేషం వేసినట్లు.
చదివింది, చదువనిది ఒకటిగా ఉండటమే పండిత లక్షణం.
చదివినవాడికన్నా చాకలివాడు మేలు.
చదువాలేదు, మదువాలేదు.
చదువవేస్తే ఉన్నమతి పోయినట్లు.
చదువుకు మురుసు, సాముకులేత.
చదువు, చన్నువిడిచి చన్ను పట్టుకునేలోపలే రావాల.
చదువు చేరెడు, బలపాలు దోసెడు.
చదువురానిమొద్దు, కదలలేని ఎద్దు.
చదువు సన్నమయ్యె, ఆయ్యలావయ్యె.
చమురుదండగ భాగవతం.
చల్లకుండకు, చంటిబిడ్డకు చాటుండాలి.
చల్లకువచ్చి ముంత దాచనేల?
చవుక కొననివ్వదు, ప్రియము అమ్మనీయదు.
చచ్చినవాడికళ్ళు చారెడేసి.

చాకలికొత్త, మంగలిపాత.
చాకలి తెలుపు, మంగలి నునుపు తప్ప, అయ్యదగ్గర ఏమీలేదు.
చాలని బట్టకొంటే చిరిగేవరకు దుఃఖము,
చాలని మగని చేసుకుంటే చచ్చేవరకు దుఃఖము.
చాలుపై చాలుదున్నితే చచ్చుచేనైనా పండుతుంది.
చావుకంటే గంతంలేదు, గోచికంటె దరిద్రంలేదు.
చావుకబురు చల్లగా చెప్పమన్నారు.
చావుకు చావు వున్నదా?

చావుకు పెడితేగాని, లంఖణాలకు తేలదు.
చావుతప్పి కన్ను లొట్టపోయినట్లు.

చింత చచ్చినా, పులుపు చావలేదు.
చింతలేనమ్మ సంతలో నిద్రపోయిందట.
చిక్కితే దొంగ, చిక్కకుంటే దొర.
చిక్కినవాడు సిగ్గెఱుగడు, బలసినవాడు వాపి ఎఱుగడు.
చిక్కిన సింహాన్ని బక్క కుక్కకూడా కఱుస్తుంది.
చిక్కుడు తీగకు బీరికాయ కాస్తుందా?
చిచ్చు అంటుకుంటే చేతులతో ఆర్పగలమా?
చిచ్చు ఉరుకంగపోతూ, చీరకొంగు సవరించుకొన్నదానివలె.
చిచ్చును ఒడికట్టి తెచ్చినట్లు.
చితి చచ్చినవానిని, చింత బ్రతికినవానిని కాలుస్తుంది.
చిత్తం చెప్పులమీద, ధ్యానం దేవునిమీద.
చిత్తం మంచిదయితే, చేయూ మంచిదవుతుంది.
చిత్తరువునకు జీవం వచ్చినట్లు.
చిదంబర రహస్యం....! (ఆకాశలింగం; ఏమీలేదని)
చినికి చినికి గాలివాన అయినట్లు.
చినుకులకు చెఱువు నిండునా?
చిన్నపామైనా పెద్దకర్రతో కొట్టవలె.
చిన్న పుల్లయినా పల్లగుచ్చ పనికివస్తుంది.
చిన్నవాళ్ళుతింటే చిరుతిండి, పెద్దవాళ్లుతింటే ఫలహారం.
చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష.
చిలుం వదిలితేగాని, ఫలం దక్కదు.
చిలుక తనముద్దేగాని? ఎదుటిముద్దు కోరదు.
చిలుకపోతే పంజరమెందుకు?
చిల్లర దేవతలకు మొక్కి, చిత్తం చెడగొట్టుకున్నట్లు.
చిల్లర శ్రీమహాలక్ష్మి.

చీకటిచేత పెలుతురు రాణిస్తుంది.
చీకటి ప్రాణంప్రాయం.
చీడ సిగ్గెరుగదు.
చీకటే మూడే ముక్కు తుమ్మితే నిలుస్తుందా?
చీపు ఒక్కటి చీపురు బరువు, ఏనుగు ఒక్క ఏనుగుకు బరువు.

చీమలు పెట్టిన పుట్టలు పాములకొరకే.
చీరపోతు లేరివేయటంకన్న? బొంతను కాల్చివేయటం నిమ్మళం.
చీర సింగారించేటప్పటికి పట్నమంతా చూరపోయిందట!
చీలపుడిమలదాకా చీరవుంటే, మోకాలుదాకా సిరి వుంటుందనుకున్నట్లు.

చుట్టతాగి చూరులో పెడితే, ఇల్లుకాలి వెళ్ళవలసి వచ్చిందట.
చుట్టమై చూడవస్తే దయ్యమై పట్టుకున్నాడట.
చుట్టాలకు పెట్టినిల్లు చూటపోయింది, పేల్పులకు పెట్టినిల్లు హెచ్చిపోయింది.
చుట్టు అయినా, మెట్టదారిమేలు.

చూచిరమ్మంటే పెండ్లాడివచ్చినట్లు.
చూచిరమ్మంటే కాల్చి వచ్చాడట.
చూచేవారుంటే సొమ్ములు పెట్టాలి, చేసేవారుంటే పిల్లలు కనాలి.
చూడబోతే చుట్టాలు, రమ్మంటే కోపాలు.
చూపితేమానంపోయె, చూపకపోతే ప్రాణం పోయె.
చూపులపసేగాని, చేపులపసలేదు.
చూస్తూ ఊరుకుంటే, మేస్తూ పోయిందట.
చూస్తే చుక్క, లేస్తే కుక్క.
చూస్తేసీది, చూడకుంటేనాది.
చూరుకత్తి తెగుతుందికాని, చూపుడుకత్తి తెగుతుందా!

చెట్టు ఎక్కేవానికి ఎంతదాకా ఎక్కుడు పెట్టగలము.
చెట్టు ఎక్కించి, నిచ్చెన తీసినట్లు.
చెట్టుకు మడిగుడ్డ కట్టివున్నదిలే, దొంగ చెట్టెక్కుడు అన్నదట సోమిదేవమ్మ.
చెట్టు చచ్చినా చేవ చావదు.
చెట్టుచెడే కాలానికి కుక్కమూతి పిందెలు పుట్టును.
చెట్టు నాటినవాడు నీళ్ళు పోయడా?
చెట్టు నాటేదొకడు, ఫలమనుభవించే దొకడు.
చెట్టునీడకుపోతే కొమ్మవిరిగి పడ్డట్లు.
చెట్టుపేరు చెప్పుకొని కాయలమ్ముకున్నట్లు.
చెట్టుమీదిది చేతికి వచ్చినట్టేగాని, ఇక తొమ్మిదయితే పదవుతాయి.
చెట్టులేని చేను, చుట్టములేని ఊరు.
చెట్టులేనిచోట ఆముదపుచెట్టే మహావృక్షము.
చెట్టుక్కి చేతులు విడిచినట్లు.

చెడిన కాపురానికి ముప్పేమిటి। చంద్రకాంతలు పండే పెండ్లామా।
అంటే, అయిన అప్పుకి అంలేమిటి? అవే వండుతాను మగడా। అన్నదట.

చెడిన చేనుకి ముప్పేమిటి, మొండికాలికి చెప్పేమిటి.
చెడి స్నేహితునింటికిపోవచ్చును గాని, చుట్టాలింటికి పోరాదు.
చెడుకాలానికి చెడు బుద్ధులు.
చెడు చెడు మనేవారేగానీ, చేతిలో పెట్టేవారు లేరు.
చెప్పటం లేలిక, చేయడం కష్టం.
చెప్పింది చేయబోకురా। చేసేది చెప్పబోకురా।
చెప్పు కింద తేలువలె.
చెప్పుటకంటే చేయటం మేలు.
చెప్పు, పట్టుగుడ్డలోచుట్టి కొట్టినట్లు.
చెప్పులున్నవాడితోను, అప్పులున్నవాడితోను పోరాదు.
చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ, ఇంటిలోనిపోరు.
చెప్పేవానికి చేదస్తమైతే, వినేవానికి వివేకం ఉండద్దా.
చెప్పేవానికి, చేసేవాడు లోకువ.
చెయ్యి కాలినప్పుడల్లా కుండ పదిలిపెడతామా।
చెరుకు ఉండేచోటికి చీమలు తామే వ సవి.
చెరుకు వంకరబోతే, తీపి చెడుతుందా?
చెబపకురా చెడేవు, ఉరకకురా పడేవు.
చెరపడానికి చేతులు వస్తాయిగాని, నిలపడానికి చేతులురావు.
చెఱువు నిండితే కప్పలు చేరవా?
చెఱువులో వున్న బట్టెను, కొమ్ములుచూచి బేరం చేసినట్లు.
చెలిమిని చేదు తినిపించవచ్చుగాని, బలిమిని పాలు త్రాగించలేము.
చెవిటివాని ఎదుట శంఖూదితే,
దాన్ని కొరకను నీ తాతలు లేచిరావాల అన్నాడట.

చేతిలో లేనిది చేలోకి ఎలావస్తుంది.
చేతి వేళ్లు అయిదూ ఒక రీతిగా ఉంటాయా?
చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్టు.
చేదతాడు కురుచైతే బావి పూడ్చుకొంటారా?
చేను పండాలి, ఇల్లు నిండాలి.
చేప అని మొసలినోట్లో చేయి పెట్టినట్టు.
చేప పిల్లకు ఈత నేర్పాలా?
చేయని చేతులు, కుడవని నోరు.

చేయని రెక్కలు చెదలు పడతాయి, చేసిన రెక్కలు సెగలువారుతాయి.
చేలోలేనిది, చేతిలో కెలా వస్తుంది ?
చేసింది పోదు, చేయంది రాదు.
చేసిన చేష్టలు ఎవరూ చూడరుకాని, కోసిన ముక్కు అందరూ చూచినారట !
చేసిన పాపాలకు, పెట్టిన దీపాలకు సరి.
చేసినవారికి చేసినంత మహాదేవ !
చేసేవి నాయకాలు. అడిగేవి తిరిపాలు, పెట్టకుండే కోపాలు.
చేసేవి లోపాలు, చెప్పితే కోపాలు.
చేతిలో విషమున్నా తినందే చావడు.
చేతిలో గడియారం లేకపోయినా
గోడమీద క్యాలెండరయినా చనబడలేదుటయ్యా ?

ఛీ ! కుక్కా ! అంటే ! ఏమక్కా ! అన్నదట !

జి

జగడమెట్లా వస్తాది లింగమయ్యా అంటే,
బిచ్చం పెట్టవే బొచ్చుముండా అన్నాడట ?
జగమెరిగిన బ్రాహ్మడికి జందెమేల ?
జనవాక్యం కర్తవ్యం.
జన్మావికంతా శివరాత్రి అన్నట్లు.
జమ్మి ఆకుతో విస్తరి కుట్టినట్లు.
జరుగుబాటుంటే, జ్వరమంత సుఖంలేదు.
జలగ పట్టినట్లు.
జలుబు మందుతింటే వారందినాలుంటుంది, తినకపోతే ఏడుదినాలుంటుంది.
జివ్వాదిపూసుకొని చంకలెత్తినట్లు.

జాతి నాగుల చంపుతూ, ప్రతిమ నాగులకు పాలుపోసినట్లు.

జింకకు కొమ్ములు బరువా ?
జిల్లేడు పూలకుతుమ్మెదలాశించినట్లు.
జిల్లేళ్ళకు పువ్వులు పూయునా ?
జిహ్వాకొకరుచి, పుట్టెకొకబుద్ధి.

జీతం బత్తెం లేకుండా తోడేలు గొట్టెలను కాస్తానన్నడట !

జీవరత్నాన్ని ఇత్తడిలో పొదిగితే రత్నానికేమిలోటు.
జీలకట్టలో కట్టలేదు, సేతబీరలో సేయిలేదు.

జుట్టుంటే ఎన్ని జడలైనా వేయవచ్చును.
జుట్టువున్న అమ్మ ఏ కొప్పయినా పెట్టవచ్చు.
జెముడు కంచెకు శ్రేష్టం, రేగడ చేనికి శ్రేష్టం.
జేనెడు పిటకు మూరెడు తోక.

జోడు లేని బ్రతుకు-తాడులేని బొంగరము.

ఝ

ఝంకాయ చెట్టెందుకు ఎక్కినావురా? అంటే, దూడ గడ్డికన్నాడట
గడ్డి చెట్టుపైన ఉంటుందా? అంటే, లేదుకాబట్టే
దిగి వస్తున్నా నన్నాడట కాయలదొంగ.

ఢ

ఢబ్బు ఇవ్వనివాడు, పడవ ముందర ఎక్కును.
ఢబ్బు రానివిద్య దరిద్రానికే.

ఢాబుసరి బావా! అంటే ఢబ్బులేని మరదలా అన్నాడట.

ఢిల్లీకి ఢిల్లే, పల్లెకు పల్లే.
ఢిల్లీకి పోయి ఉల్లిగడ్డ తెచ్చినట్లు.
ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే.

త

తండ్రి చస్తే పెత్తనం తెలుస్తుంది, తల్లిచస్తే కాపురం తెలుస్తుంది.
తండ్రి తవ్విన నుయ్యి అని, దానిలో దూకవచ్చునా?
తంతే దూది పరుపుమీద పడ్డట్లు.
తగినట్లు కూర్చెరా, తాకట్లమారి బ్రహ్మ.
తగిలించుకోవడం సులభం, వదిలించుకోవడం కష్టం.
తడక కొంపలో దీపాలు వెలుగవా?
తడిగుడ్డతో గొంతు కోసినట్లు.
తద్దినపు భోజనానికి పిలిస్తే, రోజూ మీ ఇంట ఇట్లాగే జరగాలని దీవించాడట!
తన అన్నం తాను తింటూ, తన గుడ్డ తాను కడుతూ ఊరికి భయపడవలెనా?

తనకంట్లో దూలాలెట్టుకుని, పరులకంట్లో నలుసు లెంచినట్లు,
తనకంపు తనకింపు, ఒకరికంపు ఓకరింపు.
తనకు కానిరాజ్యం పండితేనేమి? మండితేనేమి?
తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డబేరం.
తనకు లేదని ఏడిస్తే ఒకకన్ను,
ఇంకొకరికున్నదని ఏడిస్తే ఇంకొకకన్ను పోయిందట!
తనకోపమే తనశత్రువు.
తన గుణము మంచిదయితే, సానివాడలోగూడ కాపురము చేయవచ్చును.
తనదాకా వస్తేకాని, తలనొప్పి బాధ తెలియదు.
తనది తాటాకు, ఇవతలవాళ్ళది ఈతాకు.
తన పెరటిచెట్టు మందుకు పనికిరానట్లు.
తన బలిమికన్న స్థానబలిమి మిన్న.
తనలో తప్పులేకపోతే, గురువుతో గుద్దులాడవచ్చును.
తనసొమ్ము సోమవారం, మందిసొమ్ము మంగళవారం.
తన్ను తప్పించి ఆకాశమంత పిడుగు పడమన్నట్లు.
తను వంచింది రంభ. తను మునిగింది గంగ.
తప్పులెన్నువారు తండోపతండాలు.
తప్పులెన్నువారు తమతప్పులెరుగరు.
తప్పులేనివారు ధరణిలోలేరు.
తమలపాకుతో తానిట్లంటే, తలువుచెక్కతో నేనిట్లంటి.
తమలము వేయనినోరు, కమలములేని కోనేరు.
తల ఊపినందుకు తంబూర బుట్ట యిచ్చి పొమ్మన్నట్లు. (పాటకునితో)
తలకాయలోపలికి దూర్చిన తాబేలువలె.
తలకోసి ముందర పెట్టినా, గారడి విద్యే అన్నట్లు.
తలగడ కింద క్షాచుపాములె.
తలగొరికించుకొన్న తర్వాత తిథినక్షత్రం చూచినట్లు.
తలదన్నేవాడు పోతే, తాడిదన్నేవాడు వస్తాడు.
తలప్రాణం తోకకు వచ్చినట్లు.
తలలు బోడులైన తలపులు బోడులా?
తలలో నాలుక, పూసలలో దారమువలె.
తలవంచుకొంటే, ఏడు గోడలచాటు.
తలచుకొన్నపుడే తలంబ్రాలు కావాలంటే ఎలాగు?
తలపులు మింగేవానికి ఆప్పడాలు లొటలొట.
తల్లికి కూడుపెట్టనివాడు తగవు చెప్పేడు.

తల్లినిచూచి పిల్లను, పల్లునుచూచి పశువునుకొనవలె.
తల్లిని నమ్మినవాడు, ధరణిని నమ్మినవాడు చెడడు.
తల్లిపుట్టిల్లు మేనమామ(కెరిక) వద్ద పొగడినట్లు.
తల్లిలేని పుట్టిల్లు, ఉల్లిలేనికూర.
తల్లివిషం, పెండ్లాము బెల్లం.
తవుడుతింటూ ఒయ్యారమా?
తవుడుతింటే చచ్చేవానికి విషంపెట్టేవాడు వెట్టి.
తవ్వగా తవ్వగా తథ్యం తేలుతుంది.

తాగినవాడు తప్పినవాడు ఒకటే.
తాగినవానిదే పాట, సాగినవానిదే ఆట.
తాగుటకు ముందు, వ్రాతకు వెనుక చూడవలె.
తాగుబోతు తోడు కోరతాడు.
తాజెడ్డకోతి వనమెల్ల చెఱచె.
తాటాకు చప్పుళ్ళకు కుండేళ్ళు బెదరునా?
తాటిచెట్టుక్రింద పాలుత్రాగినా, కల్లే అంటారు.
తాటిచెట్టునీడ నీడకాదు, తగులుకొన్న ముండ పెండ్లాముకాదు.
తాటోటుగాడికి దధ్యన్నం, విశ్వాసపాత్రుడికి గంజన్నం.
తాడు అని ఎత్తిపారవేయనూకూడదు, పాము అని దాటనూకూడదు.
తాడులేకుండా, బొంగరం ఆడించేవాడు.
తాతలనాడు నేతులుతాగాం, మా మూతులు వాసనచూడు.
తాతాచార్యులేమి చేయుచున్నాడు? అంటే! తప్పుచేసి దిద్దుకొంటున్నాడు.
తాతా! పెండ్లాడుతావా? అంటే, నాకెవరిస్తారురా అబ్బాయి అన్నాడట!
తాతా! సంధ్యవచ్చునా? అంటే! ఇప్పుడు చదువుకొన్న నీకే రాకపోతే,
అరవై ఏళ్ళకింద చదువుకొన్న నాకు వచ్చునా? అన్నాడట.
తా దిన తవుడులేదు, వారాంగనకు వడియాలట.
తాను ఒకటితలిస్తే, దైవమింకొకటి తలచినట్లు.
తాను దొంగైతే, పరులను నమ్మడు.
తాబట్టిన కుండేటికి మూడేకాళ్ళు.
తానుమింగేదాన్ని, తన్నుమింగేదాన్ని చూచుకోవాలె.
తాను మెచ్చతినాలి, ఒకరుమెచ్చనడవాలి.
తా బోతే మజ్జిగచుక్కకు గతిలేదు, చీటివస్తే పెరుగు పంపుతారన్నట్లు.
తామరాకుపై నీటిబొట్టువలె,
తాయితులకే పిల్లలుపుడితే, తానెందుకు!

తాళ్ళపాకవారి కవిత్వం కొంత, తన పైత్యంకొంత.

తింటే ఆయాసం, తినకుంటే నీరసం.
తింటేగాని రుచి తెలియదు, దిగితేగాని లోతుతెలియదు.
తింటే బతాణా, వింటే అతాఖ. (రాగం)
తింటేమీగడ తినాల, వింటేబేగడవినాల.
తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి.
తిండికి ఏనుగు, పనికి పీనుగు.
తిండికి పచ్చినట్టా? తీర్థానికి వచ్చినట్టా?
తిండి చింత, దండి చింత.
తిట్టితే చచ్చినవాడు లేడు, దీవించితే బ్రతికినవాడూలేడు.
తిట్టితే గాలికిపోతవి, తింటే లోనికిపోతవి.
తిట్టేనోరు, తినేనోరు, తిరిగేకాలు ఊరకుండవు.
తినగతినగ వేము తియ్యనుండు.
తినబోతూ రుచులడిగినట్లు.
తినగూర్చినమ్మ పెట్టగూరుస్తుంది.
తిని ఉండలేక, తాగి బొందనుపడినట్లు.
తిని కుడవపలె, ఋణాలుపోపలె, పనిజేయ పెండ్లికి పోవలె.
తినేకూటిలో పన్ను పోసుకున్నట్లు.
తినేది కుడిచేది తిమ్మక్క, మోసుకు తిరిగేది మొట్టక్క.
తిన్న ఇంటివాసాలు లెక్క పెడతావేమిరా?
అంటే పొరుగింటిసంగతి నాకేమి తెలుసుఅన్నాడట.
తిమ్మన్నా! తిమ్మన్నా! నమస్కారమంటే, నాపేరు నీకెలా తెలిసిందిా అంటే
నీ ముఖం చూడగానే తెలిసింది అన్నాడట.
తిరిగి రైతు, తిరుగక బైరాగి చెడుతారు.

తీగ కదిలిస్తే, పొదంతా కదులుతుంది.
తీగకు కాయ బరువా?
తీటకలవానికి, తోటగలవానికి తీరిక ఉండదు.
తీటబట్టినవాడే గోక్కుంటాడు.
తీపి ఏదంటే-ప్రాణం?
తీయగా తీయగా రాగము, మూల్గగా మూల్గగా రోగము.
తీయడం పెట్టడం తీపులచేటు కనడం కూచోవడం నొప్పులచేటు.
తీరుతీరు గుడ్డలు కట్టుకొని, తిరునాళ్ళకు పోతే, ఊరికొకగుడ్డ ఊసిపోయిందట.
తీర్థం స్వార్థం కలసివచ్చినట్లు.

తుట్టె పురుగుకు రెక్కలు వచ్చినా,
ముసలివాడికి ప్రాయం వచ్చినా పట్టపగ్గాలుండవు.
తుమ్మికు తమ్ముడు లేడుగాని, అవలింతకు అన్న ఉన్నాడు.
తులము నాలుకకు తొంభైరుచులు.
తులసి కడుపున దురదగొండి పుట్టినట్లు.
తులసికోటలో ఉమ్మేసినావేమిరా? అంటే,
యజ్ఞవేదిక అనుకున్నాను అన్నాడట!
తులసివనములో గంజాయి మొక్కవలె.
తులువ నోటికి ఉలవపప్పు.

తూట్లుమూసి, తూములు తెరిచినట్లు.

తెగువ దేవేంద్ర పదవి.
తెడ్డుండగా చేయి కాల్చుకున్నట్లు.
తెలివికి తలలేకపోయినా, భోజనానికి పొట్ట ఉంది.
తెలివి తక్కువ, ఆకలి ఎక్కువ.
తెలిసినవారికి ముందరనే ఉన్నది మోక్షం.
తెలిసేవటకు బ్రహ్మవిద్య, తెలిసినతర్వాత కూసువిద్య.
తెల్లనివన్నీ పాలా? నల్లనివన్నీ నీళ్ళా?
తెల్లవారిన సంగతి నీకెట్లాతెలిసింది అని, ఒక రసికుడడిగితే-
బయటికి పోవాల్సివచ్చింది-అన్నదట పల్నాటిసీమ పడుచు;
దీపం వెలవెల బారింది-అన్నదట పాకనాటిసీమ వెలయాలు;
తాంబూలం అరుచి అయింది-అన్నదట నెల్లూరు నెఱజాణ.
తెల్లారితే చూడు ఎల్లాయి బతుకు.

తేనిటీగలకు తీరుబడి లేనిపని.
తేలుకుట్టిన దొంగవలె.
తేలుకు పెత్తనంఇస్తే, తెల్లవార్లూ తెగకుట్టిందట!
తేలు తేలండీ! అని అరిస్తే, మొగవాళ్ళను పిలవ్వే అన్నాడట,
మీరు మొగవారుకారా? అని పెండ్లామంటే, సమయానికి
జ్ఞాపకంచేశాపు, కట్టి తెమ్మన్నాడట.
తేలుమంత్రమైనా రాకున్నా, పాము పడగపై చేయిపెట్టినట్లు,
తేలేనయ్యకు తిండిమెండు, వండలేనమ్మకు పగపులుమెండు.

తొడిమ ఊడినపండు పడకుండా ఉంటుందా?

తొలకరి వానలు మొలకలకు తల్లి.

తోకవెంబడి నారాయణా అన్నట్టు.
తోటలమీద వారికి. పే(పీ)టలమీద వారికి మొగమాటముండదు.
తోలు తీయకుండానే తొనలు మింగినట్లు.

ద

దంచేదొకరు, పక్కలెగరేసే దింకొకరు.
దండించే దాత లేకుంటే, తమ్ముడు చండప్రచండుడు.
దంపుళ్ళ పాటకు దరిద్రంలేదు.
దగ్గు, సిగ్గు దాచినా దాగవు.
దప్పిగొన్నవాడు బావి త్రవ్వినట్లు.
దమ్మిడీ పెళ్ళికి రూపాయి బొణసంచా.
దయలేని అత్తకు దండంపెట్టినా తప్పే, ఊరకున్నా తప్పే.
దరిద్రుడికి పిల్లలెక్కువ.
దరిద్రుడికి సద్దికట్టియిస్తే, ఊరివెలుపల కుంటకాడనే భోంచేసి పోయినాడట.
దరిద్రుడి సంగీతానికి భూమ్యాకాశాలే తాళపు చిప్పలు.
దరిద్రునికి దైవమే తోడు.
దరిద్రుడి తలకడిగితే వడగళ్ళవానట.
దరిలేనిబావి, దాపులేనికొంప.
దరిలేనిబావి, వితరణలేని ఈవి.
దళకొట్టీ పురుషుడు, దానంకొట్టీ బిడ్డలు.

దాగబోయి, తలారి ఇంట్లో దూరినట్లు.
దాగబోయిన చోట దయ్యాలు పట్టుకున్నట్లు.
దానంచేయని చేయి-కాయలు గాయని చెట్టు.
దానాలలో కెల్ల నిదానం శ్రేష్ఠ.
దారిలో దొరికింది, ధర్మానికి పోయింది.
దాసరి తప్పు దండంతోసరి.

దిగంబర సన్యాసికి చాకలితో అవసరమేమి?
దినదినగండం నూరేండ్లాయుస్సు.
దినమూ చచ్చేవాడికి ఏడ్చేదెవరు?
దివిటీ ముందు దీపం పెట్టినట్లు.

దివ్వె తీసిన గూడువలె.

దీపము ఆరిన తరువాత దినుసంతా ఒకటే.
దీప ముండగనే ఇల్లు చక్కబెట్టుకోవలె.
దీపం పేరు చెబితే చీకటి పోతుందా?
దీపంముడ్డి కిందనే చీకటి.
దీపాన వెలిగించిన దివిటీ పెద్దదైనట్లు.
దీపావళికి దీపమంత చలి.

దుక్కి ఉంటే దిక్కువుంది.
దుడ్డుకట్టి అనగానే బుట్టి బద్దలవుతుందా?
దున్నదగ్గఱ వీణ వాయించినట్లు.
దున్నపోతు యీనిందంటే, చెంబుతేరా పాలుపితుకుడా మన్నట్లు.
దున్నపోతీనిందంటే దూడను కట్టెయ్ అన్నాడట.
దున్నబోతే దూడలలోను, మేయబోతే పోతులలోను.
దున్నలాగు కష్టపడి, దొరలాగున తినవలె.
దున్నుతూ ఉంటే నాగళ్లు, పారుతూ ఉంటే నీళ్లు.
దున్నే అదనులో దూరదేశం పోయి,
కోతలకాలంలో కొడవలి పట్టవచ్చినాడట!
దున్నే ఎద్దునే పొడిచేది.
దుర్గంధ కుసుమానికంటె, నిర్గంధ కుసుమం మేలు.
దుష్టునిచూచి దూరంగా ఉండమన్నారు.

దూడ పొదుగును కుమ్మితేగాని ఆవు చేపదు.
దూరపు కొండలు నునుపు.

దెబ్బకు దెయ్యం వెరుస్తుంది.

దేవతలకు దుమ్ము, రాక్షసులకు మన్ను.
దేవళం మింగేవాడికి ధ్వజస్తంభం లొటలొట.
దేవుడని మొక్కితే, దయ్యమై పట్టుకొన్నట్లు.
దేవుడి పెళ్ళికందటూ పెత్తనగాండ్లే.
దేవుడిస్తాడుగాని, వండి వార్చి వాత కొడతాడా?
దేవుడు వర మిచ్చినా, పూజారి వరమీయడు.
దేవునికి చూపులు, మనకు మేపులు.
దేశమెవరు ఏలుతున్నా, ధాన్యం దంచితేనే బియ్యమవుతాయి.

దొంగకు చేసు పచ్చి అయితే మాత్ర మేమి ?
దొంగకు దొంగ తోడు.
దొంగతనానికిపోతూ, డోలు చంకన బెట్టుకొని పోయినట్లు.
దొంగలసొమ్ము దొరలపాలు.
దొంగలుపడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినవట.
దొంగవాడి దృష్టి మూటమీదనే.
దొంగ సంగతి దొంగ ఎఱుగును.
దొరకనిపూలు దేవునికర్పణం.
దొరల చిత్తం, చెట్లనీడ నిలకడ లేనివి.
దొంకికితే దొంగ దొఱుకకపోతే దొర.

దోచుకొని పోయినవాడు దొర, దొరకినవాడు దొంగ.

ద్రవ్యం దాచినవాడికే తెలుసు, లెక్క వ్రాసినవాడికే తెలుసు.

ధరకు దొర ఎవడు ?
ధర్మానికి బోతే, కర్మం చుట్టుకొన్నదట.
ధైర్యంలేని రాజు, యోచనలేని మంత్రి.

న

నందనవనంలో నాగుబామున్నట్లు.
నక్క ఎక్కడ ? నాగ(క)లోక మెక్కడ ?
నక్క ఒకచోట ఊలవేసి, ఇంకొకచోట గౌరీకళ్యాణము పాడునా ?
నక్క కడుపున సింగము పుట్టునా ?
నక్క వినయము కొంగ జపము.
నట్టేట పుట్టిముంచినట్లు. (మునిగినట్లు)
నడచేవాడే పడేది.
నపమంత్రపు దాసరి పొద్దుమానమెఱుగడు.
నడమంత్రపు వైష్ణవానికి నామాలు మెండు.
నడమంత్రాన సిరివస్తే, నడిరేయి గొడుగు పట్టమన్నాడట.
నడవడికలు చక్కబెట్టేది నాటకము.
నడుము మునిగేదాకా చలి—నలుగురు వినేదాకా సిగ్గు.
నత్తగుల్లలో ముత్యాలు పుట్టునా ?
నన్ను కొడితే కొట్టావుగాని. మా బావను కొట్టు చూస్తాం అన్నట్లు.

నమ్ము ముట్టుకోకు నా మాలకాకి అన్నట్లు.
నపుంసకుని చేతికి రంభ దొరికినట్లు.
నమ్మించి గొంతు కోసినట్లు.
నమ్మితి రామన్నా ! అంటే, నా అంతటివాణ్ణి చేస్తానన్నట్లు.
నమ్మిన ఇమ్మ, నమ్మకున్న అమ్మ.
నమ్మి నానవాయి (నానబియ్యం) పోస్తే, పుచ్చి బుట్టలైనవంట.
నయాన పాలు తాగరు, భయాన విషమైన తాగుతారు.
నరుకలేని బంటు, కత్తి చుఱుకు లేదన్నట్లు,
నలుగురు నడిచిందే బాట, పలువురు పలికిందే మాట.
నల్లకోడికైనా తెల్లగుడ్డే.
నల్లనివన్నీ నీళ్ళు, తెల్లనివన్నీ పాలు. (అనుకొనేటంత అమాయకుడు)
నల్లనిగూర్చి మంచానికి పెట్లు.
నల్లులకు వెఱచి ఇల్లు విడిచినట్లు.
నవరత్నములున్నా, నరరత్నముండవలె.
నవ్వలేనివారిని నమ్మరాదు.
నవ్విన ఊళ్ళో నగరాలౌతాయి.
నవ్విన నాపచేసే పండుతుంది.
నవ్వుల తోటలో నాగులు తిరుగును.
నవ్వే ఆడుదాన్ని, ఏడ్చే మగవాణ్ణి నమ్మరాదు.
నష్టపడినా బ్రష్టుకారాదు.

నాకిన్ని గంజిమెతుకులు పోయి, నీ కాకలి కాకుండా మందిస్తానన్నాడట.
(మంత్రం చెపుతాను అన్నట్లు)
నాకే కుక్కకు లింగమేమి? పానవట్టమేమి?
నా కోడీ కుంపటీ లేకపోతే, ఎట్లా తెల్లవారుతుందో—
ఎట్లా నిప్పు దొరుకుతుందో చూస్తాను అందిట ఒక అవ్వ.
నాగరికం లేనిమాట, నాలుకపై తీట.
నాగలి మంచిది కాకపోతే ఎడ్లేమి చేస్తాయి?
నాగుబాము చిన్నదననద్దు, పాలివాడు సన్న పనవద్దు.
నా చెయ్యి నొస్తున్నది, నీ చేతితో మొత్తుకో అన్నట్లు.
నాడు వ్రాసినవాడు నేడు చెఱిపి మళ్ళి వ్రాస్తాడా?
నాథుడు లేని రాజ్యం నానాదారులు.
నాదమునకే గంట, వాదమునకే తంట.
నాదికాదు, నా అత్తసొమ్ము అన్నట్లు.

నానా రుచులు పారితే నాలుకమీద కొటివి పెట్టుకొన్నట్లుంటుంది.
నా నోట్లో (నీవు) వేలుపెట్టు, నీ కంట్లో (నేను) వేలుపెడతానన్నట్లు.
నాన్చి నాచ్చి వేస్తివో, నా కొంపతీస్తివో.
నా పాతివ్రత్యం నా మొదటిపెనిమిటికి తెలుసు.
నా పెండ్లి సగమైనదంటే, ఎట్లనయ్యా అంటే, నేను పెండ్లికొడుకుగా సిద్ధంగా ఉన్నాను; మిగతా సగానికి పెండ్లికూతురే కావాలన్నాడట.
నామాల వారేగాని (నీమాల) నియమాలవారు గారు.
నాయనకు పెండ్లి సంబరము, అమ్మకు సవతి సంకటము.
నారు, నీరు, నోరు, ఉంటే ఏ రాజ్యంలో ఉన్నా ఒకటే.
నారుపోసినవాడు నీరు పోయక మానడు.
నాలుక ఉన్నవాడు నాలుగు దిక్కులు తిరుగగలడు.
నాలుక కటవు, ఎద మెత్తన.
నాలుక దాటితే నరకము.
నాలుకలో నారాయణ, చంకలో చురకత్తి.
నాలుకా! నాలుకా! వీపుకు దెబ్బలు తేకే.
నావీపు నీవుగీరు, నీ వీపు నేను గీరుతా నన్నట్లు.

(ఒకరినొకరు పొగడికొనుట)

నిండా మునిగినివానికి చలేమి? గాలేమి?
నిండిన కడుపుకు అన్నం, బట్టతలకు నూనె.
నిండిన కడుపు నిక్కి మాట్లాడును.
నిండిన కడుపు నీతి వినదు. (ఎరుగదు)
నిండుకుండ తొణకదు.
నిండుచేరు నిలచి పాఱును.
నిండు బండికి చేటగూడ బరువే.
నిజమాడితే ఉండూరు అచ్చిరాదు.
నిజమాడితే నిష్ఠూరం.
నిజము కుఱుచ, బొంకు పొడవు.
నిజమునకు నింద వచ్చునుగాని, అవమానము రాదు.
నిజము నిలకడమీద తెలుస్తుంది.
నిజమైన బంగారం నిప్పుకు వెరువదు.
నిత్య కళ్యాణం పచ్చతోరణం.
నిద్రపోయినవానిని లేపవచ్చునుగాని, మేలుకొన్నవానిని ఎవడు లేపగలడు?
నిద్ర సుఖమెఱుగదు, ఆకలి రుచి ఎరుగదు.

నిన్న ఉన్నవాడు నేడు లేడు.
నిప్పుకు చెదలంటునా ?
నిప్పుకూ, నీళ్ళకూ ఉన్నంత స్నేహం. (వాళ్ళిద్దరికి)
నిప్పు క్రొక్కిన కోతివలె.
నియ్యలెంతో బర్కతంత.
నిర్భాగ్యునకు నిద్ర, అభాగ్యునకు ఆకలి ఎక్కువ.
నిలకడ నీళ్ళకే నాచుబట్టేది.
నిలకడలేని మాట నీళ్ళమూట.
నివురుగప్పిన నిప్పువలె.

నీకు ఎక్కడ సంశయమో, నాకు అక్కడే సందేహం.
నీకు రానిది, నేను విననిది, లోకములో లేనిది చెప్పమన్నట్లు.
నీ కూడుతిని. నీ గుడ్డకట్టి, నాకు కాపురం చేయమన్నాడట?
నీటికి కలువ, మాటకు చలువ.
నీటికొలది తామరతూడు.
నీటిలో జాడలు వెతికినట్లు.
నీటిలో కప్ప నీరు క్రాగకుంటుందా ?
నీ తలమీద లేలు ఉన్నదంటే, నీ చేతితోనే కొస్త తీసివేయమన్నాడట
నీతి లేనివాడు కోతికంటె బీడు.
నీ దున్నడంలో ఏముంది ? ఉండేదంతా నా చల్లడంలో ఉంది.
నీ పెండ్లి పాడైంది నా పెండ్లికి తాంబూలానికి రమ్మన్నాడట !
నీ మగనికి రాగిపోగులే అంటే, నీమగనికి ఆవీ లేవే అందట !
నీ ముక్కున చీమిడేమమ్మా ! అంటే, నీ చేతితోనే అటు తుడిచి పొమ్మన్నదట.
నీరు ఉంటే నారు ఉండవలె.
నీరు ఉంటే పల్లె, నారి ఉంటే ఇల్లు.
నీరు నూనె కలుస్తాయా ?
నీరు పల్లమెఱుగు, ఎజమా దేవుడెఱుగు.
నీరు విడిచిన మొసలి — నీరు విడిచిన చేప.
నీవు దంచు, నేను పక్కలెగురవేస్తాను.
నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష !
నీవు పాడినదానికి, నేను విన్నదానికి సరిపోయింది ;
తలూపినదానికి తంబూరా పెట్టిపో.
నీవు పెట్టకపోయినా, పెట్టే ఇల్లు చూపెట్టు.

నీ వెక్క--నీవెక్క అన్న మర్యాదలు జరిగే లోపలే బండి వెళ్ళిపోయిందట.
(హైదరాబాదు మర్యాదల తీరు)

నుదుట వ్రాయనిదే నోట పలుకదు.

నూతి కప్పకు సముద్రం సంగతేమి తెలుసును?
నూతిలో నీరు తోడుకోవాలిగాని, తనంతట తానే పైకి వస్తుందా?
నూరు కాకులలో ఒక కోకిల.
నూరు నోములు ఒక ఐంకుతో సరి (వ్యర్థమైపోవును)
నూరు పూసలకు ఒకే కొలికి;
నూరు మాటలు ఒక వ్రాతకు ఈడుకావు.

నెత్తిన నోరుంచే పెత్తనం సాగుతుంది.
నెమలి కంటినీరు వేటకానికి ముద్దా?
నెమలిని చూచి, నక్క నాట్యమాడినట్లు.
నెయ్యి అని అరచి, నూనె అమ్మినట్లు.
నెరజాణ నేరననును, నేర్తుననువాడు నిందలపాలగును.

నేతికుండ నేల బెట్టి, ఉత్తకుండను ఉట్టిమీద పెట్టినట్లు.
నేతిబీరకాయ (సామ్యము)
నేర్చి చెప్పినమాట నెరవాది మాట.
నేర్చినమ్మ ఏడ్చినా బాగుంటుంది.
నేర్చిన బుద్ధి ఏర్చినా పోదు.
నేర్చి బ్రతికినవాడు, నేర్వక చెడ్డవాడు లేడు.
నేల విడిచిన సాము-తాళం విడిచినసాట.
నేల విడిచి సాము-నీరు విడిచి ఈత.

నోటికి తీపి, పొట్టకు చేటు.
నోటికి, చేతికి చీకటిలేదు.
నోటితో లేదనేది చేతితో లేదంటే సరి.
నోరు ఉంటే, ఊరు ఉంటుంది.

న్యాయము తప్పినవానికి ఆచార్య కటాక్ష మెందుకు?

ప

పంచపాండవులంటే నాకు తెలియదా? పంచపుకోళ్ళవలె ముగ్గురు అని,
రెండువ్రేళ్లు చూపించాడట;

పంజరం అందంగా వుంటే పక్షికి సంతోషమా?
పంజరంలో కాకిని పెట్టగానే పంచమ స్వరమాలపిస్తుందా?
పంటకు పెంట, వంటకు మంట.
పంట పెంటలో ఉన్నది, పాడి పూరిలో ఉన్నది.
పండనినేల పందుం కంటే, పండేనేల కుంచెడేచాలు.
పండిత పుత్రుడు పుంఠ.
పండితమ్మన్యులకు పాదుకా పట్టాభిషేకం!
పండినా ఎండినా పని తప్పదు.
పండ్లచెట్టుకింద ముండ్లకంప ఉన్నట్లు.
పంది ఎంత బలిసినా నంది కాదు.
పందికేమి తెలుసురా పన్నీరు వాసన?
పందికొక్కును పాతరలో పెడితే ఉంటుందా?
పందిగా పదేండ్లు బతికేకన్నా,
నందిగా నాలుగేండ్లు (బతికేది మేలు) బతికితే చాలు.
పంది బురదమెచ్చు పన్నీరు మెచ్చునా?
పకపక నవ్వేవాడు, గబగబ అరచేవాడు కపటమెఱుగరు.
పగ గలిగి బ్రతకటం, పామున్న ఇంట్లో బ్రతకడం ఒకటే.
పగటి మాటలు పనికిచేటు, రాత్రిమాటలు నిద్రకుచేటు.
పగబట్టిన త్రాచు కాటువేయక మానుతుందా?
పగలుచూస్తే రాత్రికలలో వస్తుంది అన్నట్లు.
పగలు చెయ్యి పట్టుకుంటేరాలేదుగాని రాత్రి కన్నుగీటితే వస్తుందా?
పచ్చగా వుంటే పదిమంది చుట్టాలు.
పచ్చడమున్నంత కాళ్లు చాచు.
పచ్చి వెలగకాయ గొంతులో పడ్డట్లు.
పట్టినదెల్లా బంగారం ముట్టినదెల్లా ముత్యం.
పట్టు పట్టరాదు. పట్టి విడువరాదు.
పడుచుతో సయ్యాట, పాముతో చెలగాట. (చెర్లాట)
పడ్డవారు చెడ్డవారు కారు.
పదము తప్పినా ప్రాసతప్పరాదు.
పదమొక బానిస, రాగమొక రంభ.
పదిమంది కలవాడు పంద అయినా పేద్యం చేస్తాడు.
పదిమంది చేరిన పనిపాడు.
పదిమంది నడచింది బాట, పదిమంది పలికింది మాట.
పదిమందిలో పడ్డపాము చావకపోతుందా!

M. V. KRISHNA RA...
Minister for ... & Culture
... President,
WORLD TELUGU CONF...
HYDERABAD 19...

పదిరాళ్లపేస్తే ఒకరాయైన తగులదా?
పదుగురాడుమాట పాటియై ధర చెల్లు.
పద్మాసనం వేసి కూచుంటే పరమాన్నం వడ్డిస్తారా?
పనసకాయ దొరికినప్పుడే తద్దినం పెట్టమన్నట్లు.
పనికి బడుగు, తిండికి పిడుగు.
పని చేయనివాడు ఇంటికి దొంగ, పన్నివ్వనివాడు దివాణానికి దొంగ.
పని ముద్దా? పాటు ముద్దా?
పరనింద గృహక్షయం, యతినింద కులక్షయం.
పరులసొమ్ము పాపిష్టి సొమ్ము.
పరువిచ్చి, పరువు తెచ్చుకో.
పరువుకీ, కరువుకీ డబ్బు.
పలుకని వాళ్ళతో పది ఊళ్ళవాళ్ళయినా గెలువలేరు.
పల్లెటూరికి పది దారులు. (దొంకలు)
పశువుల పాలు మేపును బట్టి.
పసిపిల్లలు, త్రాగుబోతులు నిజం చెబుతారు.
పాండవులవారి సంపాదన దుర్యోధనులవారి పిండాకూళ్ళకు సరి.
పాకీదానితో సరసంకంటె, అత్తరు సాహెబుతో కలహంమేలు.
పాటు చేతగానివాడు మాటలకు మొనగాడు.
పాడి ఆవును దానంచేసి, పాలు తాను పితుకుకొన్నట్లు.
పాడికి పంట తమ్ముడు.
పాడికుండ పగులగొట్టు కొనినట్లు.
పాడిలేని ఇల్లు, పాడుబడ్డ బీడు.
పాతది పనికిరాదు, కొత్తది కొరగాదు.
పాపభీతికంటె, ప్రజాభీతికే వెరుస్తారు.
పాపమని పాలుపోస్తే, వద్దని వలకబోసినాడట.
పామూ చావరాదు, బడితే విరుగరాదు.
పాయసంలో నెయ్యి ఒలికినట్లు.
పాలకోసం పొదుగు కోసినట్లు.
పాలపొంగు-పడుచు పొంగు.
పాలలో పంచదార ఒలికినట్లు.
పాలసముద్రంలోని హంస పడియనీటి కాసపడుతుందా?
పాలు కుడిచి తొమ్మ్రి గ్రుద్దినట్లు.
పాళు బోసి పెంచినా పేపకు చేదుపోదు. (తీపిరాదు)

పిండికొద్ది రొట్టె, తిండికొద్ది పసరం.
పిండేవాడు పిండితే, పిటుకురాయైనా పాలిస్తుంది.
పిచ్చి కుదిరితేగాని పెళ్ళికాదు, పెళ్ళి అయితేగాని పిచ్చికుదరదు.
పిచ్చివాడికి లోకమంతా పిచ్చే.
పిచ్చివాని చేతిరాయి తగిల్తే తగులుతుంది, తప్పితే తప్పుతుంది.
పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం.
పిట్టకు పట్టేదెంత?
పిట్టకొంచెము కూత ఘనము.
పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్లు.
పిడుగుకు గొడుగడ్డమా?
పిడుగుకు, బియ్యానికీ ఒకటే మంత్రమా?
పిటికి వారికే పిడికెడంత మీసాలు.

పిల్ల నిచ్చినవాడు ఈగ, పుచ్చుకున్నవాడు పులి.
పిల్లబావిలో పడ్డదిరా అంటే, ఉండు? అంబలి తాగివస్తానన్నట్లు.
పిల్లలులేనిది ఇల్లుకాదు, పిట్టలులేనిది తోపుకాదు.
పిల్లకాకికేమి తెలుసు ఉండేలుదెబ్బ.
పిల్లా! పిల్లా! పెట్టనిస్తావా? అని రావూరు రసికుడడిగితే,
అమ్మనయ్యా అన్నదట నెల్లూరు నెఱజాణ!

పిల్లికి ఎలుక సాక్షి.
పిల్లికి చెలగాటం (చెర్లాటం), ఎలుకకు ప్రాణసంకటం.
పిల్లికి రొయ్యల మొలతాడు కట్టినట్లు.
పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా?

పీనుగకు చేసిన శృంగారం-నగరికిచేసిన కొలువు.
పీనుగను పొడిచిన బల్లెమువాడు.
పీర్ల పండుగకు గోకులాష్టమికి ఏమి సంబంధము?

పుండు ఒకచోట, మందు ఇంకొకచోట.
పుండుమీద కారం చల్లినట్లు.
పుచ్చిన మిరియాలకన్నా జొన్నలు సరిరావు.
పుట్టపై బాదిన పాము చస్తుందా?
పుట్టనివాడు గిట్టనివాడు పుణ్యాత్ములు.
పుట్టమీద తేలు కుట్టినా నాగుబాము కరచినట్లే.
పుట్టినవాడు గిట్టకపోడు.

పుట్టుకతో వచ్చినబుద్ధి పుడకలతోగాని పోదు.
పుణ్యంకొద్దీ పురుషుడు, విత్తంకొద్దీ వైభవము.
పుల్లయ్య పేపవరం వెళ్ళినట్లు.

పూచిన పూవెల్లా కాయలైతే చెట్టు చునునా?
పూజకన్నా బుద్ధి, మాటకన్నా మనసు ప్రధానం.
పూజ పునస్కారాలు లేక బూజెక్కి ఉన్నానుగాని, నైవేద్యం
పెట్టు నా పహిపు చూపిస్తాను.
పూబోడి అంటే, ఎవర్రాబోడి, నీ అమ్మబోడి, నీ అక్కబోడి అన్నడట
పూర్వోత్తరా లెరిగి పొత్తు చేసుకోవాలె.
పూవు పుట్టగానే పరిమళం వెదజల్లుతుంది.
పూవు పుట్టగానే, వాసస:
పూవులమ్మిన అంగడిలోనేకట్టెలు అమ్మినట్లు.
పూసలలో దారమువలె.

పెంటకుప్ప పెరిగితే, పేదరైతు పెద్దగును.
పెంటతినే బట్టెపాలు పనికిరాకుండా పోతున్నవా?
పెండ్లాము బెల్లము, తల్లి దయ్యము.
పెండ్లికి చేసిన అప్పు పేరంటాండ్రు చవిచూడను సరిపోయింది.
పెండ్లికి వెడుతూ పిల్లని చంకను పెట్టుక వెళ్ళినట్లు.
పెండ్లికొచ్చినవారు వారే చేస్తారు, పెండ్లామా! నీ ఒళ్ళు అలిపించుకోకు.
పెండ్లికొడుకు మనవాడేగాని, చెవులపోగులుమాత్రం మనవిగావు.
పెండ్లినాటి పప్పుకూడు దినమూ రమ్మంటే వస్తుందా?
పెండ్లినాటి సౌఖ్యం లంఖణాలనాడు తలచుకున్నట్లు.
పెండ్లినిచూస్తూ ఒకపుంటే, పెండ్లాన్నిచూస్తూ ఒకిడున్నాడు.
పెండ్లి సందడిలో పుస్తెకట్ట మరచాడట!
పెట్టపోయినా, పెట్టే ఇల్లు చూపమన్నారు.
పెట్టలేనమ్మ పెక్కు నీతులకు పెద్ద.
పెడితే తింటారుగాని, తిడితే పడతారా!
పెట్టినదంతా పైరుకాదు, కడుపులన్నీ కాన్పులుగావు.
పెట్టినదంతా మట్టిపాలైతే, రైతు బ్రతుకు కట్టతెగిన చెఱువు.
పెట్టినవానికి తెలియును నిక్షేపము.
పెదపకి మించిన పల్లు-ప్రమిదకు మించిన వత్తి.
పెడని పుంపుహాసం-ఎద చంద్రహాసం.

పెదవి దాటితే పృథివి దాటుతుంది.
పెద్దల ఉసురు పెనుబామై తగులును.
పెద్దిభొట్లూ, పెద్దిభొట్లూ! సన్యాసం తీసుకొంటావా? అంటే,
చెప్పుతో మూడున కొట్టితే తీసుకోక తప్పుతుందా? అన్నాడట.
పెనములో నుంచి పొయ్యిలో పడ్డట్లు.
పెరుగగా పెరుగగా పెదబాపిగారు కోతి అయినట్లు.
పెళుగుట విరుగుట కొఱకే.
పెళ్ళే బాగుంది, పప్పు వండితే పురీ బాగుంటుంది.

పేదలతోపం పెదవికి చేటు.
పేనుకు పెత్తనమిస్తే, తలంతా లెగకొరికి పెట్టిందిట.
పేరు ఒకరిది, పెత్తనం ఇంకొకరిది.
పేరు ఒకరిది, నోరు ఒకరిది.

పైన పటారం, లోన లొటారం.
పైసా! పైసా! ఏం జేస్తావంటే, ప్రాణంవంటి మిత్రుణ్ణి పగచేస్తానందట!
పైసాలో పరమాత్ముడున్నాడు.

పొంకణాల పోతిరెడ్డికి ముప్పైమూడు దొడ్లు, మూడు ఎడ్లు.
పొగచుట్టకు సతిపోవికి ఎంగిలి లేదంటారు.
పొగాకు అడుక్కోవాలి, అందలం బయటపెట్టరా అన్నట్లు.
పొట్టివానికి, పుట్టెడు బుద్ధులు.
పొట్లకాయకు రాయికడితే సరిగాని, కుక్కతోకకు రాయిగడితే ఫలమేమి?
పొడుమెక్కించే ముక్కూ, పొగపీల్చే నోరూ శుభ్రంగా వుండవు.
పొద్దు తిరుగుడు, దొంక తిరుగుడు.
పొమ్మనలేక పొగ బెట్టినట్లు.
పొరుగింటి కలహం వినవేడుక.
పొరుగింటి పుల్లకూర రుచి.
పొరుగింటి బిడ్డను దించి, లోతుజూచినట్లు.
పొర్లించి, పొర్లించి కొట్టినా, మీసాలకు సున్న కాదు అన్నాడట?

పోక ముడి విప్పులూ, తోరపెల అడిగినట్లు.
పోచునకంటికి మందు వేయబోతే, ఉన్నకన్ను ఊడ్చుక (ఊడి) పోయిందట!
పోరానిచోట్లకుపోతే, రారాని నిందలు రాకమానవు.
పోరిన పొరుగు, రాచిన కుండలు మసవు.

పోరునష్టం, పొందులాభం.

ప్రజలమాటే ప్రభుపు కోట.
ప్రజ్ఞలేని శౌర్యం-పదునులేని ఖడ్గం.
ప్రథమ కబళంతోనే మక్షికాపాతం.
ప్రయాణాలు అబద్ధం, ప్రసాదాలు నిబద్ధం.
ప్రసాదానికి ముందు, పనికి వెనుక.
ప్రసూతి వైరాగ్యం, పురాణ వైరాగ్యం, శ్మశాన వైరాగ్యం, అభావవైరాగ్యం.

ప్రాణంపోయినా మానం దక్కించుకోవాలె.
ప్రాణం పోయేటప్పుడుకూడ క్రాచు పడగ దించదు.
ప్రాణంమీదికి వచ్చినప్పుడు, పంచాంగంచూచి పందుపోస్తారా? (క్రాగిస్తారా?)
ప్రాణ మున్నప్పుడే పంతాలు నెరవేఱుతాయి.
ప్రాయము వస్తేపందిపిల్ల కూడ బాగుంటుంది.
ప్రాయాన బెట్టిన పంట-ప్రాయాన కన్నకొడుకు.
ప్రాసకోస మేడ్చానే కూసుముండా! అన్నట్లు.
ప్రియం మహాలక్ష్మి, చౌక శనేశ్వరం.

ప్రీతితో పెట్టింది పిడికెడైనా చాలు.

ఫ

ఫలానికి తగిన బీజము, నేలకు తగిన నీరు.

బ

బంగారమునకు తావి అబ్బినట్లు.
బంగారు గాలానికి బంగారు చేపలు పడవు.
బంగారు చెప్పులైనా (ముచ్చెలైనా) కాళ్ళకే తొడగాలి.
బంధువయితే మాత్రం బంధాలు తొలగిస్తాడా?
బంధువుడవు సరేగాని, పైరులో చేయి పెట్టవద్దు.
బంధువులంతా ఒకదిక్కు, బావమరిది ఇంకొకదిక్కు.
బట్టతలమ్మ పాపట తీయమన్నట్లు.
బత్తెమెక్కడో సత్యమక్కడ.
బయట తన్ని, ఇంట్లో కాళ్ళు పట్టుకున్నట్లు.

బాలవాక్కు బ్రహ్మవాక్కు.
బాలుర బీవెనలు బ్రహ్మ బీవెనలా.
బావా అని చూడబోతే, రావా? అని కొంగు పట్టుకున్నాడట?

బిడ్డ వచ్చినవేళ, గొడ్డు వచ్చిన వేళ.

బూతులేకున్న సీతి లేదు.

బెల్లము ఉందా అంటే? అల్లము ఉంది అన్నట్లు.
బెల్లము ఉన్నంత సేపే ఈగలు ముసిరేది.
బెల్లము పారవేసి ఆకు నాకినట్లు.

బొమ్మకు మొక్కినా నమ్మకముండవలె.

బోగందాని తల్లిచస్తే అందరూ పరామర్శించేవాళ్ళేగాని, బోగండేచస్తే
తొంగిచూచేవాళ్ళుండరు.

బోటికి సీటు-కూటికి చాటు.
బోనులో పడ సింహం వలె.
బోసినోటివానికి పేలపిండి ప్రీతి.
బోడిగుండంత సుఖంలేదు. ఊరకున్నంత ఉత్తమంలేదు.

బ్రతికిన బ్రతుకు చెప్పుకుందాము, బయట ఎవరూ లేకుండా చూడమన్నాడట.
బ్రతికిన బ్రతుక్కు భగవద్గీత పారాయణమా?
బ్రతికుంటే బలుసాకుతిని బ్రతకవచ్చు.
బ్రహ్మకైనా పుట్టు రిమ్మతెగులు.
బ్రహ్మచారి ముదిరినా, బెండకాయ ముదిరినా పనికిరాదు.

బ్రాహ్మడా! బ్రాహ్మడా! నీ ఆచార మెంత? అంటే, సీటికొద్దీ అన్నాడట!
(సీళ్ళకొద్దీ ఆచారం).

భ

భగవంతా నాకేం చింత అంటే, బ్రొద్దునలేస్తే పొట్టదే చింత.
భగవద్గీత పుచ్చుకుంటారా అంటే, కడుపునిండింది ఇంక తినలేను అన్నాడట.
భయమైనా ఉండాలి, భక్తైనా ఉండాలి.

భాగ్యముంటే, బంగారం తింటారా?
భాషకు తగిన వేషముండాలి.

భూమి లిచ్చినట్టు భూపతి లీయగలరా?

భోజనానికి వద్దంటే, పట్టుచీర కట్టుకొని వస్తానన్నట్లు.
భోజునివంటి రాజుంటే, కాళిదాసువంటి కవి ఉంటాడు.

మ

మంచ మెక్కినమీదట మర్యాదలేల?
మంచమెక్కి వరుస లడిగినట్లు.
మంచి కొంచెమైనా చాలు, విత్తనం చిన్నదైనాచాలు।
మంచిగా ఉంటే నేను చేశాననుకో, మంచిగా లేకుంటే మావాడు చేశాడనుకో.
మంచిమాటకు మంది అంతా మనవాళ్ళే.
మంచి మంగలైనా, ఎగగొరిగితే మంటే.
మంచివాడు, మంచివాడు అంటే, మంచమెక్కి గంతులు వేశాడట।
మంచివాని కొకమాట, మొరకుకొక వ్రే(ఏ)టు.
మంచివానికి మాటే మందు.
మంచిగొడ్డుకు ఒకదెబ్బ, మంచి మనిషికి ఒకమాట
మంత్రంలేని సంధ్యకు మరి చెంబుడు నీళ్లు.
మంత్రసానితనానికి ఒప్పుకున్న తర్వాత, ఏది వచ్చినా పట్టాలి.
మందికి చెప్పానుకానీ, మనకు చెప్పానా?
మంది యెక్కువయితే (మోపయితే) మజ్జిగ పలుచన.
మందుకు పథ్యం, మాటకు సత్యం.
మందుకుపోయినవాడు మాసికానికి వచ్చినట్లు.
మఖలో పుట్టి, పుబ్బలో మాడినట్లు (గిట్టినట్లు)
మగని సొమ్ముతిని, మిండని పాట పాడినట్లు.
మగవాడు తిరుగక చెడును, ఆడది తిరిగిచెడును.
మగవాని పెండ్లా? ఆడదాని పెండ్లా? అంటే, అదేమో నాకు తెలియదు,
గాడిపొయ్యిదగ్గర కాస్తవేస్తే గతికి వచ్చినాను అన్నాడట।
మజ్జిగకు వచ్చి, ముంత దాచినట్లు.
మడికి గట్టు, మాటకు గుట్టు.
మణిని మణితో కోయవలె
మతి ఎంతో గతి అంత.
మతిలేనమ్మకు గతిలేని మగడు.
మతిలేని మాట-శ్రుతిలేని పాట.
మతులెన్ని చెప్పినా మంకుబుద్ధి మానదు.

పదిలోన నొక్కటి, మాట్లాడు టొక్కటి.
మనచల్ల పనమే పలుచన చేసుకుంటామా ? (అనుకొంటామా ?)
పనటీపప్పైతే మాత్రం, ముద్దుపెట్టుకుంటే మూతికాలదా ?
పన నువ్వులలో నూనె లేకపోతే, గాసుగవాణ్ణి అంటే ఏం లాభం ?
మనసుంటే మార్గముంటుంది.
పనసు మహా మేరువు దాటును, కాలు కందకం దాటదు.
మనసున నాటిన మాటల చెరపలేరు.
మనసు లేని పనువు వలె.
పనసులోని మర్మం దాచుకొనే మానవుడు మాటలు నేర్చినవాడు.
మనస్సుకు మనస్సే సాక్షి.
మనిషి కాటుకు మందులేదు.
మనిషికి ఒకమాట, పండుకొక రుచి. (పసువుకొక దెబ్బ)
పనిషికి మాటే అలంకారము.
మనిషికొక తెగులు పహిలో పేమా అన్నారు.
పనిషి చస్తే మాట మిగులుతుంది, ఎద్దుచస్తే ఎముక మిగులుతుంది.
పనిషి పేదయితే, మాటకు పేదా ?
మనిషిబొమ్మబ్రాసి క్రింద మనిషి అనిషి అని ఎందుకు బ్రాసినావంటే ?
లేకుంటే కోతి అనుకుంటారన్నాడట.
మనోవ్యాధికి మందులేదు.
మన్ను తిన్న పాములె.
మన్నును నమ్మి దున్నినవాడే మన్నీడు.
మన్ను పట్టితే బంగారం, బంగారం పట్టితే మన్ను.
మన్ను, మిన్ను మెత్తనయితే మనుష్యులకు బ్రతుకు.
మన్ను వెళ్ళకుండా దున్నితే, వెన్ను వెళ్ళకుండా పండును.
మఅచిపోయి చచ్చినాను, బ్రాణమా ! రమ్మంటే వస్తుందా ?
మసిపాతలో మాణిక్య మట్లు.
మసిపూసి మారేడును నేరేడు చేసినట్లు.
మహాభారతంలో ఆదిపర్వత మన్నట్లు.
మహారాజావారని మనవి చేసుకుంటే, మరిరెండు వడ్డించమన్నాడట !
మహారాజుకైనా మన్ను నమ్మినవాడే అన్నం పెట్టాలి.
మహావృక్షం క్రింద మొక్కలు పెరుగవు.
మనసు మనువుకేడిస్తే వీపు దెబ్బల కేడ్చిందట.
మట్టిలో మాణిక్యమున్నట్లు.

మా ఇంటికొస్తే మాకేం తెస్తావు? మీ ఇంటికొస్తే మాకేమి ఇస్తావు?
మాఘమాసములో మార్కికుట్టి సైతం వణకును.
మా చక్కెరతో మీ పొంగలెందుకు వండాలి?
మాటకారి నీటుకాడు.
మాటకు పడిచస్తాము కాని, మూటకు పడిచస్తామా?
మాటకు మా ఇంటికి, కూటికి మీ యింటికి.
మాటకు మాట తెగుట, నీటికి నాచు (పాచి) తెగుట.
మాటకు మాట శృంగారం, పేటకు కోట శృంగారం.
మాటకుముందు ఏడ్చే చుగవాణ్ణి, నవ్వే ఆడదాన్ని నమ్మరాదు.
మాటకు సొంపు, పాటకు ఇంపు.
మాటగొప్ప చెప్ప మాటట చాలపు.
మాటగొప్ప-మానిక పిచ్చ.
మాట చుట్టమేగాని, పూట చుట్టం కాదు.
మాట చూడనిదే మనసీయరాదు.
మాట మాటకు తప్పు, బోడి నెత్తికి ముప్పు.
మాటలకు మా యింట్లో, మాపటికి మీ యింట్లో.
మాటలచేత పున్నెములు పొందవచ్చు.
మాటలచేత మహాకాళిని నవ్వించవచ్చు.
మాటలచేత మహారాజు బిడ్డను మనువు తెచ్చుకోవచ్చు.
మాటలచేత మూటలు కొనవచ్చు.
మాటల పసేగాని, చేతల పసలేదు.
మాటలతోనే మనుబోలువారు పిడూరు దాటినట్లు.
మాటలలోపడి మగనిని మఱచినట్లు.
మాటల సత్రానికి నాదో పల్లా. (నాదొక బస్తా)
మాటలు ఆకులు, చేతలు పండ్లు. (కాయలు)
మాటలు కోటలు దాటును, కాలు గడప దాటదు.
మాటలు చెప్పే మొనగాండ్లేగాని, పూట బత్తెమిచ్చే పుణ్యాత్ములులేరు.
మాటలునేర్చినకుక్కను వేటకుతీసుకుపోతే, ఇసుకో అంటే, ఇసుకో అన్నదట.
మాటలు పోయినాక మూటలు పనికిరావు.
మాటలే మంత్రాలు, మాకులే పుందులు.
మాటే లేకుంటే చోటేలేదు.
మాట్లాడ నేరిస్తే, పోట్లాటరాదు. (పోట్లాడ పనిలేదు)
మాట్లాడుతుంటే వచ్చేవి మాటలు, గొరుగుతుంటే వచ్చేవి వెంట్రుకలు.

(బొచ్చు)

మా తాతలు నేతులు తాగారోయి, మా మూతులు వాసనచూడండోయ్.
మా దేవునిసత్యం మాకు తెలియదా?
మానవసేవే మాధవసేవ.
మానవులుండరుగాని, మాటలు ఉండి (నిలచి) పోతవి.
మానిందే మందు, బతికిందే ఊరు.
మామా ఒకయింటి అల్లుడే! అత్తా ఒకయింటి కోడలే!
మా యింటాయన వ్రాసింది మా యింటాయనే చదవాలంటే,
మా యింటాయన రాసింది మా యింటాయనే చదవలేడన్నదట!
మారుచీర లేక మేలుచీర కట్టుకొన్నట్లు.
మావాడు దెబ్బలకోరుస్తాడు అంటే, విడిపించే దిక్కులేక అన్నట్లు.
మాస(ష) మెత్తు బంగారు మనిషిని గాడిద చేస్తుంది.
మాసిన కలకు మల్లెపూల అలంకారమా?

మింగను మెతుకు లేకుంటే, లంజకు లత్తులట!
మింటికి ఉంటికి ముడివేసినట్లు.
మితం తప్పితే హితం తప్పుతుంది.
మిథునంలో పుట్టిన మొక్క, మీనకట్టులో పుట్టిన కొడుకు అక్కరకు వస్తారు.
మిద్దె ఉన్నవాడు బ్రతికి, గుడిసె ఉన్నవాడు చావడు.
మిన్ను విరిగి మీద పడితే అరచేతితో అడ్డగలమా?
మిన్ను విరిగి మీద పడ్డట్లు.
మిరపకాయ చిన్నదని మేలమాడరాదు.

మీ ఇంటి గోడె, మా ఇంటి దూడ, తీసుకురా అమ్మక్కా వీసెడు నెయ్యి.
మీ గురువులు మా శిష్యులవద్ద చదువుకున్నారు.
మీద మెరుగులు, లోన పురుగులు.
మీ యింట్లో తిని, మా యింట్లో చేయి కడుక్కోమన్నట్లు.

ముంజేతి కంకణానికి అద్ద మెందుకు?
ముందుకుపోతే మురికిముండ, వెనుకకు పోతే వెట్టిముండ.
ముందున్నది ముసళ్ళ పండగ.
ముందు పెళ్ళాం బిడ్డలు ముంత ఎత్తుకు తిరుగుతూ ఉంటే, లంజకు
బిడ్డలులేరని రామేశ్వరం పోయినాడట.
ముందుకు పోయేది ముండ్లకంప, వెనుకపోయేది వెన్నముక్క.
ముందు మునగ, వెనుక వెలగ. (కూడదు)
ముందువచ్చిన చెవులకంటె, వెనుకవచ్చిన కొమ్ములువాడి. (ఎక్కువ)

ముక్కుపట్టుకుంటే ప్రాణం పోతుంది. (దుర్భలుడనుట)
ముక్కు మూరెడు, సిగ బారెడు.
ముక్కుమొగం లేనిబిడ్డ, మొదలుతుద లేనిపాట.
ముక్కులో ఏవేలు పెట్టినా సరిపోతుంది.
ముఖము బాగులేదని అద్దం పగలగొట్టినట్లు.
ముఖానికి ముక్కుసర, దండకు కొలికాసర.
ముఖాలుచూచి బొట్టుపెడతారు, పిట్టలుచూచి పీటవేస్తారు.
ముట్టుకుంటే ముత్యం, పట్టుకుంటే బంగారం.
ముడి మూరెడు సాగదు.
ముత్యాలు పగడాలు, ముట్టుకున్న జగడాలు.
ముదికొమ్మ వంగదు, ముదిగొడ్డు ఈనదు.
ముదిమికి ముచ్చట్లు లావు.
ముద్దునపేరు చెడె, మురిపాన నడకచెడె.
మునిగితే గుండు, తేలితే బెండు.
మునిగేవానికి తెలుసు నీటి లోతు.
మున్నూరు శిఖలైనా కూడవచ్చునుగాని, మూడు కొప్పులు కూడరాదు.
ముప్పొద్దు తిన్నమ్మ మొగుడి ఆకలి ఎరుగదు.
ముసలివానికి ముండ ముద్దు.
ముసుగులో గుద్దులాట.
ముహూర్తం మంచిదయితే, ఎట్లా ముండ మోసెరా? అన్నట్లు.
ముగ్గురిని కూర్చెరాముండ దయ్యమ్ (పెండ్లికొడుకుకు నత్తి
పెండ్లికూతురికి నత్తి, పురోహితునికి నత్తి)

మూడు కొప్పులు ఒకటైతే ముల్లోకాలు ఏకమౌతవి.
మూడు దినాలుంటే మురికిచుట్టం.
మూడు జన్మాల సంగతి చెప్పగలను, పూర్వ జన్మలో ఇచ్చి పెట్టుకోలేదు,
కనుక ఈ జన్మలో దేవుడు నాకేయలేదు,
కనుక ముందు జన్మలో నాకేమీ ఉండదు.
మూడు పావలాల గుడ్డ, ముప్పై రూపాయల కుట్టు.
మూడు మాటలు, ఆరుతప్పులు.
మూడో తరగతిలో ఎందుకు ప్రయాణం చేశావంటే,
నాల్గోతరగతి లేదుకాబట్టి అన్నాడట.
మూలుగులు మునపటిలాగే, భోజనాలు ఎప్పటిలాగే,

మెదలో రుద్రాక్షలు, పుదిలో పుదిరాళులు.

మెతుకులు చల్లితే కాకులకు కొదువా?
మెత్తగా ఉంటే మొత్తబుద్ధి వేస్తుంది.
మెఱుపు దీపంగాదు, మబ్బు గొడుగుకాదు.

మేకకు తెలిసినదంతా మేత సంగతే.
మేతకన్న మసలితేనే బలం.
మేపే రూపు.
మేసేగాడిదను కూసేగాడిద (వచ్చి) చెఱిచిందట.

మొండికి సిగ్గులేదు, మొరడుకు గాలిలేదు.
మొక్కై అయి వంగనిది, మ్రానై వంగునా?
మొగుడి మీద కోపం పొద్దు మునిగేవఱకే.
మొగుడు చచ్చిన వెనుక ముండకు బుద్ధి వచ్చిందట.
మొగుడు ముండా అంటే, ముష్టివాడు (కూడా) ముండా అంటాడు.
మొగునితో పెళ్ళికి, పిల్లలతో తీర్థానికి వెళ్ళరాదు.
మొయిలు విడిచిన ఎండ, మొగుడు విడిచిన ముండ, పట్టి విడిచిన మంట,
ఎత్తివిడిచిన కుండ.
మొఱిగే కుక్క కఱవదు.
మొలది విప్పి తలకు చుట్టినట్లు.

య

యథార్థవాది లోక విరోధి.
యథార్థానికి ఏడుచుట్లు, తెరలు అక్కరలేదు.
యథారాజా తథాప్రజా.

ర

రచ్చకెక్కిన తర్వాత రాయబార మేల?
రత్నాన్ని బంగారంలో పొదిగితే రాణింపు.
రమాపతే, సీతాపతే, పొద్దువలే్తే పొట్టేగతి.
రవిక, పగలు బిడ్డకడ్డము, రాత్రి మగని కడ్డము.
రవి గాననిచో కవిగాంచ నేర్చును.
రసం ముదిరితే రాగం, పాకం ముదిరితే పాట.
రహస్య మేమిటంటే, (విశేష మేమిటంటే) వడ్లగింజలోది
బియ్యపుగింజ అన్నట్లు.

రంకునేర్చినమ్మ బొంకునేర్చునట.
రంకు సాగితే పెళ్ళొందుఁరా ! పెదబాబూ అన్నాడట.

రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం తప్పదన్నట్లు.

ల

లంక కాల్చిన రాముడి లెంక.
లంకలో పుట్టినవాళ్ళంతా రాక్షసులే !
లక్ష నక్షత్రాలయినా ఒక చంద్రుడు కాడు.

వ

వంకరో టింకరో వయసే చక్కన.
వంద మాటలు మాటలాడవచ్చు, ఒక్కనికి పెట్టేది కష్టం.
వంపున్నచోటికే వాగులు పోలాయి.
వగలు ఎందుకంటే, పొగాకుకోసం అన్నట్లు.
వచ్చినపేరు చచ్చినాపోదు.
వచ్చిపోతూ ఉంటే బాంధవ్యము యిచ్చిపుచ్చుకుంటే వ్యవహారము.
వచ్చీ రాని మాటలు, ఊరీ ఊరని ఊరగాయ రుచి.
వచ్చీరానిమాట వరాలమూట.
వచ్చు కీడు వాక్కే చెప్పును.
వజ్రానికి సాన-బుద్ధికి చదువు.
వట్టిచేతులలో మూరవేసి ఏమిలాభం ?
వట్టినేలలో కప్ప అరచినా, నల్లచీమ గుడ్డుమోసినా వాన తప్పదు.
వనం విడిచిన పక్షి, జనం విడిచిన మనిషి.
వనితగాని, కవితగాని, వలచి రావాలి.
వన్నె చీర కట్టుకున్న సంబరమేకాని, వెట్టికుక్క కబుచినదెరుగదు.
వయసు తప్పినా ఒయ్యారం తప్పలేదు.
వయస్సు ముసలెద్దు, మనస్సు కోడెదూడ.
వరదలు వస్తాయని వర్షాలాగవు.
వశిష్ఠుని వాక్కున విశ్వామిత్రుడు బ్రహ్మర్షి అనిపించుకోవలె.

వెట్టివాని పెళ్ళం వాడంతటికీ లోకువ.

వ్యాధికి ముందుగాని, విధికి ముందా ?

వ్యాపారం బోసుగా సాగిపోతున్నది, చెండోబచ్చెను అమ్మి డబ్బుపంపమన్నట్లు.
విఫంచెడ్డా ఫలం దక్కవలె.

శ

శంకులో పోస్తే తీర్థం, పెంకులో పోస్తేనీళ్ళు.
శతకోటి దరిద్రులకు అనంతకోటి ఉపాయాలు.
శనేశ్వరానికి నిద్ర ఎక్కువ, దరిద్రానికి ఆశ లెక్కువ.
శరము తప్పిన చెవులు వినరావు, గుణము తప్పిన కళ్ళు కానరావు.
శల్య సారధ్యం.
శవానికిచేసిన అలంకారాలకువలె.

స

సంక్రాంతికి చంకలెత్తకుండ చలి.
సంతలో కొడితే సాములెవరు?
సంతోషం సగం సత్తువ.
సంపదలో మరపులు, ఆపదలో అఱుపులు.
సంపద మరపులు ఆపద మొర్రిక్కులు.
సంపాదన ఒకరిది, అనుభవం ఇంకొకరిది.
సంసారం జేనెడు, ఖర్చు బారెడు.
సంసారం బాగాలేదని సన్యాసం పుచ్చుకుంటే,
బూడిద, బుట్టకాయగాడిద బరువైనాయట!
సన్యాసికి దొంగల భయమేమి?
సన్యాసి సన్యాసి రాసుకుంటే, బూడిద రాలిందట!
సభాపరికిదానా! యింటిలో లేడని చెప్పవే!
సమయానికి లేనిది చంకనాకనా?
సముద్రం నడుమ ఉన్నా, తాగునీటికి కరవే!
సముద్రములో కెరటాలు అణిగిన తరువాత స్నానం చేదామనుకున్నాడట!
సముద్రంలో వాన పడినట్లు.
సముద్రానికి ఏతాము వేసినట్లు.
సమ్మోహానికి రాయబారమేల?
సరసము విరసము కొఱకే.
సరిపడనివారు చచ్చినవారితో సమానం.

M. V. KRISHNA RAO
56 Minister for Education & Cultural Affairs, ప్రజాసూక్తం
Executive President,
WORLD TELUGU CONFERENCE
HYDERABAD 1975

పరాక్రమానికి చాటుగా ఉండాలి, షావుకారి కెదురుగా ఉండాలి.
సభలలోనే కాకిరెట్ట చందన.

హ


హంస నడకలు రాకపోయె, కాకినడకలు మరచిపోయె.
హనుమంతుని ముందు కుప్పిగంతులా?
హరిదాసున కందరూ తనవారే.
హరిశ్చంద్రుని నోట అబద్ధంరాదు, నా నోట నిజంరాదు.

హాజరు జవాబు, అదేపోత.

క్ష

క్షణం చిత్తం-క్షణంమాయ!
క్షణం తీరికలేదు-దమ్మిడీ ఆదాయం లేదు.

క్షేత్రి మెటిగి విత్తనము, పాత్రిమెటిగి దానము.
క్షేమంగా వెళ్ళి, లాభంగా రా.



యువభారతి

ప్రచురణ

తెలుగు సామెతల సంకలనం



వేమన్న వేడుం 1-50

వేమన్న సూక్తుల్లోంచి ఎన్నికైనకొన్ని మౌక్తి
కాలకు రసార్ద్రమైన ఆరుద్ర వ్యాఖ్యానం.
సాహితీమిత్రులకు కేవలం 1-00

భోగినీ లాస్యం 1-50

పోతన చరిత్రంలోని భోగినీ నృత్య ఘట్టా
నికి శ్రీ వానమామలై వరదాచార్యులుగారి
రమణీయ వ్యాఖ్యానం.
సాహితీమిత్రులకు కేవలం 1-00

మరిపూర మకరందాలు 1-00

పోతన భాగవతంలోని ఎన్నికైన పద్యాలకు
డా॥ సి. నారాయుణరెడ్డిగారి కమనీయ
వ్యాఖ్యానం.
సాహితీమిత్రులకు కూడా 1-00

ఆంధ్రభారతి
సాహితీ సాంస్కృతిక సంస్థ
5 కింగ్స్‌వే, సికింద్రాబాదు-3

VIJAYASREE PRINTING WORKS, Hyd.

Check List

Book Number	MBOJK121	Date	30/11/21
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CI, 57		
Missing Pages	NO		
Prepared By	Navnika	Cutting By	Navni
Scanned By	Swathi	Pages	61